

మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news

PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 3 సంచిక : 152 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | మంగళవారం 22-10-2024








## 'పొంచి'..ఉన్న.. 'ముప్పు'..!!

### ఏపీ తూర్పు తీర ప్రాంతాలకు తుపాను హెచ్చరిక

- తూర్పు తీర రాష్ట్రాలకు తుపాను ముప్పు పొంచి ఉంది
- తూర్పు మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది
- రేపు వాయుగుండంగా మారే అవకాశం ఉంది
- ఈనెల 24న వాయువ్య బంగాళాఖాతంలో తుపానుగా మారుతుంది
- ఉత్తర కోస్తా మీదుగా పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయి
- ఒడిశా వైపు సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు వెనక్కి రావాలి
- ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడి

**విశాఖ :** తూర్పు తీర రాష్ట్రాలకు తుపాను ముప్పు పొంచి ఉంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని, రేపు వాయుగుండంగా మారే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం ముఖ్య అధికారి కేవీఎస్ శ్రీనివాస్ తెలిపారు. ఇది పశ్చిమ బంగాల్, ఒడిశా తీరం వైపు కదులుతోందన్నారు. ఈ అల్పపీడనం ఈ నెల 24న వాయువ్య బంగాళాఖాతంలో తుపానుగా మారుతుందని, దీని ప్రభావం తో ఉత్తర కోస్తా మీదుగా పలు ప్రాంతా ల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పా రు. తుపాన్‌గా ఏర్పడిన తర్వాత ఈ నెల 24,25 తేదీల్లో కోస్తాంధ్ర ప్రాంతంలో ప్రభావం చూపుతుందన్నారు.



కాబట్టి ఒడిశా వైపు సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు వెనక్కి రావాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

## డయేరియా.. మృతుల కుటుంబాలకు...

# పవన్ ఆర్థికసాయం



నెల్లిమర్ల మండలం ఎస్.ఎస్.ఆర్.పేట వద్ద గుర్ల తాగునీటి పథకాన్ని పరిశీలించిన పవన్

గుర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులను పరామర్శ

- అతిసారం వ్యాప్తి కారణాలపై కలెక్టర్‌తో సమీక్షించారు
- విచారణ తర్వాత ప్రభుత్వం నుంచి పరిహారం ప్రకటిస్తాం
- వ్యక్తిగతంగా మృతుల కుటుంబాలకు రూ. 1లక్ష ఆర్థికసాయం
- గత ప్రభుత్వ తప్పిదాలు మాకు వారసత్వంగా వచ్చాయి
- గుర్లకు వెళ్లే చంపావతి నీరే కలుషితమైంది
- గత ప్రభుత్వం కనీసం మంచినీరు అందించలేకపోయింది
- విచారణకు సీనియర్ ఐఏఎస్ విజయానంద్‌ను నియమించారు
- ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**గుర్ల:** విజయనగరం జిల్లాలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటించారు. నెల్లిమర్ల మండలం ఎస్.ఎస్.ఆర్.పేట



వద్ద గుర్ల తాగునీటి పథకాన్ని ఆయన పరిశీలించారు. గుర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న డయే



రియా బాధితులను పరామర్శించారు. ఆ గ్రామస్థులతో ముఖాముఖి మాట్లాడారు. అతిసారం వ్యాప్తి కారణాలపై కలెక్టర్‌తో సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. విచారణ తర్వాత ప్రభుత్వం నుంచి పరిహారం ప్రకటిస్తామన్న ఆయన.. వ్యక్తిగతంగా మృతుల కుటుంబాలకు రూ. 1లక్ష ఆర్థిక సాయం ప్రకటించారు. " గత ప్రభుత్వ తప్పిదాలు మాకు వారసత్వంగా వచ్చాయి. గుర్లకు వెళ్లే చంపావతి నీరే కలుషితమైంది. గత ప్రభుత్వం కనీసం మంచినీరు అందించలేకపోయింది. విచారణకు సీనియర్ ఐఏఎస్ విజయానంద్‌ను నియమించారు. విచారణ తర్వాత ప్రభుత్వం నుంచి పరిహారం ప్రకటిస్తాం. మృతుల కుటుంబాలకు వ్యక్తిగతంగా రూ. 1లక్ష సాయం ప్రకటిస్తున్నా" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని జగన్

# నీరుగార్చారు

- బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడారు
- 'ఎక్స్' వేదికగా జగన్‌పై తీవ్ర విమర్శలు
- వైఎస్ఆర్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలయింది
- పేదల జీవితాల్లో వెలుగులు నింపి, ఎంతో మందిని ఇంజినీర్లు, డాక్టర్లుగా తీర్చిదిద్దిన గొప్ప పథకం
- విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.3500 కోట్లు పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు
- జగన్ హయాంలో విద్యార్థుల తల్లిదండ్రులను మనోవేదనకు గురిచేశారు
- దోచుకుని దాచుకోవడంపై ఉన్న శ్రద్ధ, విద్యార్థుల సంక్షేమంపై పెట్టలేదు : షర్మిల



**అమరావతి:** ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అప్పటి జగన్ ప్రభుత్వం నీరుగార్చిందని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడారని మండిపడ్డారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా జగన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. "వైఎస్ఆర్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేశారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపి, ఎంతో మందిని

2

### ఇవాళ్టి నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల

## ఫీజు చెల్లింపులు ప్రారంభం

'ఏపీ కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ త్వరలో పునఃప్రారంభిస్తాం' డీజీపీ ద్వారకా తిరుమలరావు

అక్టోబర్ 23 నుంచి డీఈఈసెట్ వెబ్ ఆప్షన్లు ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ఫీజు చెల్లింపులు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ విద్యాసంవత్సరం పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తాము చదువుతున్న జూనియర్ కాలేజీల్లో ప్రిన్సిపల్స్‌కు ఫీజు చెల్లించాలని ఇంటర్ బోర్డు తాజాగా ప్రకటన వెలువరించింది..

## ఏ ప్రగతి జరగాలన్నా...

# పోలీసులే కీలకం



- ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు
- అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా..
- ఉమ్మడి రాష్ట్రంలో నక్సలిజాన్ని ఉక్కుపాదంతో అణచివేశారు
- ఫ్యాక్షనిజం, రౌడీల ఆట కట్టించారు
- శాంతిభద్రతలను కాపాడటంలో ఏమాత్రం రాజీలేదు
- పోలీసుల సంక్షేమం మా ప్రభుత్వం బాధ్యత
- పటిష్ఠ యంత్రాంగంగా తయారు చేయడం మా కర్తవ్యం
- రాష్ట్ర విభజన తర్వాత పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చాం
- వాహనాలతో పాటు పరికరాలు, సాంకేతిక సౌకర్యం కల్పించాం
- ఏపీ పోలీసు అంటే దేశంలోనే మోడల్‌గా తీర్చిదిద్దాలని ముందుకెళ్లాం
- 2014-2019 మధ్య రూ.600 కోట్లు ఖర్చు చేశాం
- కొత్తగా వాహనాల కోసం రూ.150కోట్లు వెచ్చించాం
- రూ.27కోట్లతో ఏపీఎఫ్ఎస్ఎల్ ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేశాం
- పోలీసు సంక్షేమానికి రూ.55 కోట్లు కేటాయించాం
- విశాఖపట్నంలో గ్రేహౌండ్స్ కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశాం
- కేంద్రం ఎప్పటికప్పుడు పోలీసు వ్యవస్థ ప్రక్షాళనకు ముందుకొస్తోంది
- అధికారంలోకి వచ్చిన 125 రోజుల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ చెల్లించాం
- తప్పు చేసిన వ్యక్తిని వెంటనే పట్టుకునే వ్యవస్థ అవసరం
- రాగద్వేషాలకు అతీతంగా పనిచేసేదే పోలీసు వ్యవస్థ..
- సర్వే రాళ్లపై బొమ్మ కోసం రూ.700 కోట్లు తగలేసిన వ్యక్తి జగన్
- సీసీ కెమెరాల కోసం మాత్రం రూ.700 కోట్లు ఇవ్వలేకపోయారు
- రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

2లో

### అన్నింటికంటే పోలీసు శాఖ అత్యంత కీలకం



> విధి నిర్వహణలో చాలా మంది పోలీసులు ప్రాణాలు విడిచి ప్రజల హృదయాల్లో త్యాగధనులుగా నిలిచారు

**విజయవాడ:** విధి నిర్వహణలో చాలా మంది పోలీసులు ప్రాణాలు విడిచి ప్రజల హృదయాల్లో త్యాగధనులుగా నిలిచారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్నింటికంటే పోలీసు శాఖ అత్యంత కీలకమని చెప్పారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. "ఏ ప్రగతి జరగాలన్నా పోలీసులే కీలకం. ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఉమ్మడి రాష్ట్రంలో నక్సలిజాన్ని ఉక్కుపాదంతో అణచివేశారు. ఫ్యాక్షనిజం, రౌడీల ఆట కట్టించారు. శాంతి భద్రతలను కాపాడటంలో ఏమాత్రం రాజీలేదు. పోలీసుల సంక్షేమం మా ప్రభుత్వం బాధ్యత. పటిష్ఠ యంత్రాంగంగా తయారు చేయడం మా కర్తవ్యం. రాష్ట్ర విభజన తర్వాత పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చాం. వాహనాలతో పాటు పరికరాలు, సాంకేతిక సౌకర్యం కల్పించాం. ఏపీ పోలీసు అంటే దేశంలోనే మోడల్‌గా తీర్చిదిద్దాలని ముందుకెళ్లాం. 2014-2019 మధ్య రూ.600 కోట్లు ఖర్చు చేశాం. కొత్తగా వాహనాల కోసం రూ.150కోట్లు వెచ్చించాం. పోలీసు కార్యాలయాల మరమ్మతులు, నిర్వహణకు రూ.60కోట్లు ఖర్చుపెట్టాం. రూ.27కోట్లతో



### గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు

# నిరాకరణ

తెలంగాణలో గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు కూడా నిరాకరించింది.

**దిల్లీ:** తెలంగాణ గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకునేందుకు, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు తన మధ్యంతర ఉత్తర్వుల్లో అన్ని అంశాలూ స్పష్టంగా చెప్పిందని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లో ఉన్నప్పుడు జోక్యం చేసుకోవడం సరికాదని పేర్కొంది. ఫలితాల విడుదలకు ముందే తుది విచారణ ముగించాలని హైకోర్టుకు సూచించింది. వాదనల సందర్భంగా.. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 పరీక్ష జరుగుతోందని అభ్యర్థుల తరఫు న్యాయవాది తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో 29 తెచ్చిందని తెలిపారు. పరీక్షపై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ తరఫు న్యాయవాది చెప్పారు. ఇరువర్గాల వాదనలు విన్న సుప్రీంకోర్టు గ్రూప్-1 పరీక్ష నిలుపుదల కుదరదని తేల్చి

..2వ పేజీలో

పల్లె సాక్షి

మంగళవారం 22 అక్టోబర్, 2024

# ఏ ప్రగతి జరగాలన్నా పోలీసులే కీలకం



(మొదటిపేజి తరువాయి) ఏపీఎఫ్ఎస్ఎల్ ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేశాం. పోలీసు సంక్షేమానికి రూ.55 కోట్లు కేటాయించాం. సవాళ్లను సమర్ధంగా ఎదుర్కొనేందుకు దీటైన పోలీసు వ్యవస్థకు శ్రీకారం చుట్టాం. విశాఖపట్నంలో గ్రేహౌండ్స్ కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశాం. కేంద్రం ఎప్పటికప్పుడు పోలీసు వ్యవస్థ ప్రక్షాళనకు ముందుకొస్తోంది. ఆధునిక ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అధికారంలోకి వచ్చిన 125 రోజుల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ చెల్లించాం. దిశ పేరుతో వాహనాలకు రూ.16కోట్లు, కమ్యూనికేషన్ పరికరాల కోసం రూ.20కోట్లు పెండింగ్ పెడితే వాటినీ చెల్లించాం. తప్పు చేసిన వ్యక్తిని వెంటనే పట్టుకునే వ్యవస్థ అవసరం. గత ప్రభుత్వం కక్ష సాధింపులే పనిగా పెట్టుకుంది. రాగద్వేషాలకు అతీతంగా పనిచేసేదే పోలీసు వ్యవస్థ. సర్వే రాళ్లపై బొమ్మ కోసం రూ.700 కోట్లు తగలేసిన వ్యక్తి జగన్. సీసీ కెమెరాల కోసం మాత్రం రూ.700 కోట్లు ఇవ్వలేకపోయారు. నేరాల తీరు మారుతోంది.. పోలీసు వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలి. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలి" అని చంద్రబాబు సూచించారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని జగన్
# నీరుగార్చారు

(మొదటిపేజి తరువాయి) ఇంజినీర్లు, డాక్టర్లుగా తీర్చిదిద్దిన గొప్ప పథకం అది. అలాంటి పథకాన్ని జగన్ నీరుగార్చారు. విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.3500 కోట్లు పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు. బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడారు. జగన్ హయాంలో విద్యార్థుల తల్లిదండ్రులను మనోవేదనకు గురిచేశారు. దోచుకుని దాచుకోవడంపై ఉన్న శ్రద్ధ, విద్యార్థుల సంక్షేమంపై పెట్టలేదు" అని షర్మిల పేర్కొన్నారు. " మతాలకు అనుకూలంగా ఉండే భాజపాను వైఎస్ఆర్ వ్యతిరేకిస్తే.. జగన్ మాత్రం అదే పార్టీకి దత్తపుత్రుడిగా మారారు. కాషాయ పార్టీతో చెట్టా పట్టాలు వేసుకొని తిరిగారు. అలాంటి వాళ్లకు వైఎస్ఆర్ ఆశయాలు గుర్తు లేవు. ఆయన ఆశయాలకు జగన్ వారసుడు అవుతారని అనుకోవడం పొరపాటే. వైకాపా మహా పాపం చేసింది" అని షర్మిల వ్యాఖ్యానించారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను రిలీజ్ చేయాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని.. వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# తిరుమలలో హెలికాప్టర్ చక్కర్లు..
ఎలా వచ్చింది?

**తిరుమలలో హెలికాప్టర్ చక్కర్లు కొట్టడం కలకలం రేపుతుంది. తిరుమలో డ్రోన్లు, హెలికాప్టర్లు ఎగరవేయవద్దని రూల్ ఉంది. హెలికాప్టర్ చక్కర్లు కొట్టడంపై భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.**

తిరుమలలో హెలికాప్టర్ చక్కర్లు కొట్టడం సంచలనంగా మారింది. వాస్తవానికి తిరుమలో డ్రోన్లు, హెలికాప్టర్లు ఎగరవేయవద్దని రూల్ ఉన్న సంగతి తెలిసిందే. అందుకే తిరుపతిలో నో ఫ్లై జోన్‌ను పోలీసులు ప్రకటించారు. ఈ నిబంధన ఉన్నా ఆకాశంలో హెలికాప్టర్ చక్కర్లు కొట్టింది. హెలికాప్టర్ చక్కర్లు కొట్టడంపై భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఆగమశాస్త్రానికి విరుద్ధమని భక్తులు మండిపాడున్నారు. దీంతో టీటీడీ ఆ హెలికాప్టర్ ఎలా వచ్చిందనే దానిపై ఆరా తీస్తున్నారు. ఈ విషయంపై ఏవీయేషన్ అధికారులకు టీటీడీ సమాచారం అందించారు. ఆగమశాస్త్రానికి విరుద్ధంపై వారు అధికారులతో చర్చిస్తున్నారు. ఇటీవలే తిరుపతి లడ్డూలలో జంతు కొవ్వు ఉందనే ఆరోపణల వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలో నిజం లేదని ట్రస్ట్ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తోసిపుచ్చింది. తిరుపతి లడ్డూ, ఎంతో గౌరవప్రదమైన ప్రసాదంగా భక్తులు భావిస్తారు. లక్షలాది మంది యాత్రికులకు చాలా కాలంగా స్వచ్ఛత, భక్తికి చిహ్నంగా లడ్డూ ఉంది. అయితే ఇటీవల వచ్చిన వాదనలు తిరుమల ఆలయంలో అమలులో ఉన్న నాణ్యత నియంత్రణ చర్యలపై భక్తుల్లో సందేహాలకు దారితీశాయి.

## ఇవాళ్టి నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల
# ఫీజు చెల్లింపులు ప్రారంభం..

### 'ఏపీ కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ త్వరలో పునఃప్రారంభిస్తాం' డీజీపీ ద్వారకా తిరుమలరావు
### అక్టోబర్ 23 నుంచి డీఈఈసెట్ వెబ్ ఆప్షన్లు ప్రారంభం...

**ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ఫీజు చెల్లింపులు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ విద్యాసంవత్సరం పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తాము చదువుతున్న జూనియర్ కాలేజీల్లో ప్రిన్సిపల్స్ కు ఫీజు చెల్లించాలని ఇంటర్ బోర్డు తాజాగా ప్రకటన వెలువరించింది..**

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో 2024-25 విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు అక్టోబరు 21 నుంచి నవంబరు 11 వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృతికా



శుక్లా ఆదేశాలు జారీ చేశారు. రూ.100 ఆలస్య రుసుముతో నవంబరు 12 నుంచి 20 వరకు ఫీజు చెల్లించొచ్చని తెలిపారు. మొదటి లేదా రెండో ఏడాది చదివే విద్యార్థులు జనరల్ థియరీ సబ్జెక్టులకు రూ. 600, సెకండ్ ఇయర్ ప్రాక్టికల్ పరీక్షలకు రూ. 275, బ్రిడ్జి కోర్సు సబ్జెక్టులకు రూ. 165 చొప్పున ఫీజు చెల్లించాలని వెల్లడించారు. మొదటి, రెండో ఏడాదికి కలిపి థియరీ పరీక్షలకు రూ. 1200 చెల్లించాలని ఆమె సూచించారు. హాజరు మినహాయింపు కోరేవారు ప్రైవేటు అభ్యర్థులుగా పరీక్షలు రాసేందుకు అవకాశం ఉంటుందని, వీరు నవంబరు 15వ తేదీలోపు రూ. 1500 ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు.

**'ఏపీ కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ త్వరలో పునఃప్రారంభిస్తాం' డీజీపీ ద్వారకా తిరుమలరావు...** ఆంధ్రప్రదేశ్ పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమానికి డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు హాజరయ్యారు. మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో 6 వేలకు పైగా కానిస్టేబుల్ ఉద్యోగాల నియామక ప్రక్రియ గత కొంతకాలంగా నిలిచిపోయింది. దీనిపై న్యాయసలహా తీసుకుని త్వరలోనే ఈ ప్రక్రియను పునఃప్రారంభిస్తాం. దేహదారుఢ్య, శారీరక సామర్థ్య, తుది రాతపరీక్షల నిర్వహణకు సంబంధించిన ఎంపిక ప్రక్రియను మొత్తం 180 రోజుల్లోగా పూర్తి చేసేలా లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇవి కాకుండా మిగతా ఖాళీల భర్తీకి కూడా త్వరలోనే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

**అక్టోబర్ 23 నుంచి డీఈఈసెట్ వెబ్ ఆప్షన్లు ప్రారంభం...** తెలంగాణ రాష్ట్రంలో డీఎడ్ కోర్సుల్లో చేరేందుకు అక్టోబర్ 23 నుంచి 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని డీఈఈసెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీనివాసాచారి ఓ ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 30న వీరికి సీట్లు కేటాయిస్తామన్నారు. అగ్నిమాపక శాఖ ఎన్‌వోసీ సమర్పించని 7 ప్రైవేట్ డీఈడీ కాలేజీలకు ఎస్సీఈఆర్టీ అధికారులు ఈ విద్యాసంవత్సరం అనుమతి నిరాకరించినట్లు ఆయన తెలిపారు.

## గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకునేందుకు
# సుప్రీంకోర్టు నిరాకరణ

(మొదటిపేజి తరువాయి) చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. తీర్పు వచ్చే వరకు పరీక్షలు వాయిదా వేయాలని కోరారు. జీవో 55నే అమలు చేయాలని కోరినా సీఎం పట్టించుకోవడం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న జారీ చేసిన జీవో 29ని రద్దు చేయాలని గ్రూప్-1 అభ్యర్థులు కోరుతున్నారు. జనరల్ కేటగిరీలోని అభ్యర్థుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన వారిని అన్‌రిజర్వుడుగానే పరిగణిస్తుండటం వల్ల దివ్యాంగ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందన్నారు. వారికంటే ఎక్కువ



మార్కులు వచ్చినా.. రిజర్వేషన్ కేటగిరీగానే పరిగణించి 1:50 కింద అభ్యర్థులను మెయిన్స్‌కు పిలవాలని కోరుతున్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించిన వివాదం నేపథ్యంలో గ్రూప్-1 పరీక్షలు నిలిపి వేయాలని కొందరు అభ్యర్థులు కోరగా.. హైకోర్టు నిరాకరించింది. నోటిఫికేషన్ రద్దు చేయాలన్న అభ్యర్థనను తిరస్కరించిన ఉన్నత న్యాయస్థానం.. నియామకాలు తుది తీర్పునకు లోబడి ఉంటాయని విచారణ వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# 'నువ్వు మాకు రాజు కాదు'..

### ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో బ్రిటన్ రాజుకు షాక్..

**బ్రిటన్ రాజుకు ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో అవమానం జరిగింది. ఆయన తమ రాజే కాదంటూ ఓ సెనెటర్ పెద్దపెద్దగా నినాదాలు వేశారు.**

బ్రిటన్ రాజు కింగ్ ఛార్లెస్-3కు ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో షాక్ ఎదురైంది. ఆ దేశానికి అధికారికంగా పాలకుడైన ఆయన సోమవారం పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించారు.




ఆయన మాట్లాడటం పూర్తయిన వెంటనే స్థానిక ఆదివాసీ సెనెటర్ లిడియా థోర్పే రాచరికానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. "మా భూమిని తిరిగి ఇచ్చేయండి. మా నుంచి దోచుకొన్నవి మొత్తం వాపస్ ఇవ్వండి. ఇది మీ భూమి కాదు.. మీరు మా రాజూ కాదు. ఆస్ట్రేలియా ఆదివాసీలపై ఐరోపా వలసదారులు నరమేధానికి పాల్పడ్డారు" అని ఆమె దాదాపు నిమిషం పాటు పెద్దపెద్దగా కేకలు వేశారు. వలస విధానాన్ని థోర్పే ఎప్పుడూ వ్యతిరేకిస్తారని పేరుంది. 2022లో థోర్పే ప్రమాణ స్వీకార సమయంలో కూడా వలస రాజ్యపాలకురాలంటూ క్వీన్ ఎలిజిబెత్-2ను అభివర్ణిస్తూ ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో నాటి ఛాంబర్ ప్రెసిడెంట్ సు లిన్స్ ఆమెను ఉద్దేశించి "సెనెటర్ థోర్పే.. మీరు ప్రమాణస్వీకారం కార్డులో ప్రచురించిన అంశాన్ని మాత్రమే చదవాలి" అని సరిచేశారు. ఆస్ట్రేలియా రాణి హోదా నుంచి క్వీన్ ఎలిజిబెత్-2ను తప్పించి.. పార్లమెంట్ సభ్యులు ఎన్నుకొన్నవారిని నియమించేలా 1999లో ఓటింగ్ జరిగింది. నాడు స్వల్ప మెజార్టీతో ఈ తీర్మానం వీగిపోయింది. మరోవైపు దేశంలో ఆదివాసీ కన్సల్టేటీవ్ అసెంబ్లీ ఏర్పాటుకు తీర్మానాన్ని కూడా 2023లో పార్లమెంట్ భారీ మెజార్టీతో తిరస్కరించింది. ఆస్ట్రేలియా దాదాపు 100 ఏళ్లకు పైగా బ్రిటన్ వలస రాజ్యంగా ఉంది. ఈ సమయంలో వేలమంది ఆదివాసీ ఆస్ట్రేలియన్లు హత్యలకు గురయ్యారు. ఆ తర్వాత 1901లో ఆ దేశం అప్రకటిత స్వాతంత్ర్యం సాధించింది. కానీ, పూర్తిస్థాయి రిపబ్లిక్‌గా ఏర్పడలేదు. ప్రస్తుతం దానికి కింగ్‌ఛార్లెస్-2 రాజుగా వ్యవహరిస్తున్నారు. ఆయన తాజాగా ఆస్ట్రేలియా, సమవో దేశాల్లో తొమ్మిది రోజుల పర్యటన మొదలుపెట్టారు.

# పాపం ఎన్ని చూసి ఉంటే ఇలా చేస్తాడు..

### క్యాబ్ డ్రైవర్ గమ్మత్తైన కండిషన్..

**ఓ క్యాబ్ డ్రైవర్ తన క్యాబ్‌లో విన్నూత్నంగా ఓ పోస్టర్‌ను పెట్టాడు. ముఖ్యంగా అది యువ ప్రేమ జంటలను ఉద్దేశించి పెట్టినట్లు కనిపిస్తుంది. ప్రస్తుతం దానికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ మారాయి. ఇంతకీ అందులో ఏముంది? అంతా వైరల్ అవ్వడానికి అందులో క్యాబ్ డ్రైవర్ ఏం పెట్టాడో తెలుసా?**

మనం రోజు సోషల్ మీడియాలో ఆశ్చర్యకరమైన వార్తలు చూస్తూనే ఉంటాం.. సోషల్ మీడియా పుణ్యమా అని ఎక్కడ ఏమి జరిగినా అది క్షణాల్లో వైరల్‌గా మారుతుంది. ఆ వీడియోల్లో కొన్ని మనకు నవ్వు తెప్పిస్తే మరికొన్ని షాక్‌కి గురిచేస్తాయి. తాజాగా అలాంటి ఓ సంఘటనే జరిగింది. అది ఓ క్యాబ్ డ్రైవర్ తన క్యాబ్‌లో విన్నూతంగా ఓ పోస్టర్‌ను పెట్టాడు. ప్రస్తుతం దానికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ మారాయి. హైదరాబాద్‌లో ఓ క్యాబ్ డ్రైవర్ తన కారులో ఓ పోస్టర్‌ను ఏర్పాటు చేశాడు. అందులో వార్నింగ్.. నో రొమాన్స్.. ఇది క్యాబ్.. ఇది ప్రైవేట్ ప్లేస్ లేదా ఓయో కాదు.. దయ చేసి డిస్టెన్స్ మెయిన్‌టెయిన్ చేస్తూ సైలెంట్‌గా కూర్చోగలరు" అని పోస్టర్లో పేర్కొన్నాడు. ఈ పోస్టర్ వెనుక సీట్లో కూర్చునే వారికి క్లియర్‌గా కనబడేలా ఏర్పాటు చేశాడు. దాన్ని క్యాబ్‌లో ప్రయాణించిన ఓ వ్యక్తి ఫోటో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా అది క్షణాల్లో వైరల్‌గా మారింది. ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు రకరకలుగా స్పందిస్తున్నారు. ఎన్ని చూశాడో%౫% భరించలేక ఇలా వార్నింగ్ ఇచ్చాడని ఒక్క నెటిజన్ కామెంట్ చేశాడు. అంటే, క్యాబ్లో కూడా రొమాన్స్ చేస్తున్నారా అని మరో వ్యక్తి కామెంట్ చేశాడు. నాకు తెలియదండి బాబు, నేను ఈ ఊరికి కొత్త! ఇంకొ నెటిజన్ కామెంట్ చేశాడు.





# నేటితో ముగుస్తున్న టెట్ ఆన్‌లైన్ పరీక్షలు..

### వెబ్‌సైట్లో ప్రిలిమినరీ 'కీ' విడుదల

**టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) జులై 2024 పరీక్షల ఆన్సర్ కీలు విడుదలయ్యాయి. అక్టోబర్ 3వ తేదీన ప్రారంభమైన ఈ పరీక్షలు అక్టోబర్ 21వ తేదీతో ముగుస్తున్నాయి. తుది ఆన్సర్ మరో వారంలో విడుదల చేస్తారు..**

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) జులై 2024 పరీక్షలు నేటితో ముగియనున్నాయి. ఇప్పటి వరకు పూర్తైన అన్ని సబ్జెక్ట్ పరీక్షల ప్రాథమిక ఆన్సర్ కీలను విద్యాశాఖ విడుదల చేసింది. ఈ మేరకు అక్టోబర్ 3 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన అన్ని పరీక్షల ప్రశ్నపత్రాలు, ప్రిలిమినరీ 'కీ'లతో పాటు రెస్పాన్స్ షీట్లను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. ఈ మేరకు ఓ ప్రకటనలో తెలిసింది. అక్టోబర్ 3వ తేదీన ప్రారంభమైన టెట్ పరీక్షలు అక్టోబర్ 21వ తేదీతో ముగుస్తున్నాయి. . రోజుకు రెండు సెషన్ల చొప్పున జరిగిన ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 4,27,300 మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్ష ముగిసిన ఒక రోజు తర్వాత ఆయా సబ్జెక్ట్ పరీక్షల ప్రశ్నాపత్రం, ఆన్సర్ కీ, రెస్పాన్స్‌షీట్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇక ఆన్సర్ కీలపై అభ్యంతరాల స్వీకరణ కూడా చేపట్టారు. పేపర్ 2ఎ మ్యాథ్స్ అండ్ సైన్స్ పరీక్ష ప్రిలిమినరీ 'కీ'లపై అభ్యంతరాలను అక్టోబర్ 21వ తేదీతో ముగియనున్నాయి. ఈ రోజు జరిగిన పరీక్షకు మరో 5 రోజుల వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) పద్ధతిలో నిర్వహించిన టెట్ పరీక్షల తుది ఆన్సర్ కీ అక్టోబర్ 27వ తేదీన విడుదల అవుతుంది. నవంబర్ 2న ఫలితాలను ప్రకటిస్తారు. టెట్ ఫలితాలు ప్రకటించిన మరుసటి రోజే అంటే నవంబర్ 3వ తేదీన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తారు.




**గెస్ట్ లెక్చరర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం.. చివరి తేదీ ఇదే**

ఆంధ్రప్రదేశ్‌లోని భీమునిపట్నం మున్సిపాలిటీలో ఉన్న తగరపువలస ప్రభుత్వ గెస్ట్ లెక్చరర్స్ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ జి శ్రీనివాసులు ప్రకటన వెలువరించారు. ఇంగ్లిషు, కంప్యూటరు, హిస్టరీ, వృక్ష, జంతుశాస్త్రాలకు సంబంధించి ఇంగ్లిష్ మీడియంలో బోధించేందుకు గెస్ట్ లెక్చరర్ల కోసం ప్రకటన విడుదల చేశారు. ఆయా సబ్జెక్టుల్లో 55 శాతం ఆపై మార్కులతో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులు. అలాగే ఏపీ సెట్ లేదా యూజీసీ నెట్ లేదా పీహెచ్‌డీ పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుంది. బోధనానుభవం, కంప్యూటరు పరిజ్ఞానం కలిగిన వారికి ప్రాధాన్యం ఉంటుంది. ఇంటర్వ్యూ ద్వారా తుది ఎంపిక ఉంటుంది. చిట్టివలస హైస్కూలు సమీప కళాశాల ప్రాంగణంలో అక్టోబర్ 23వ తేదీ ఉదయం 10 గంటలకు ఇంగ్లిష్, హిస్టరీలకు, 25వ తేదీ కంప్యూటర్ సైన్సు, వృక్ష, జంతుశాస్త్రాల సబ్జెక్టుల వారికి ఇంటర్వ్యూలు ఉంటాయి. ఇతర వివరాలకు 89788 83125 నంబరుకు ఫోనులో సంప్రదించవచ్చు.

# పుస్తకం పట్టుకోగానే నిద్ర ముంచుకొస్తోందా?

**10 చిట్కాలు ఇవిగో!**

**అదేం విచిత్రమో గానీ.. కొందరికి ఇలా పుస్తకం ముందు కూర్చొని పేజీలు తిప్పగానే నిద్ర ముంచుకొస్తుంటుంది. ఈ ఇబ్బందిని అధిగమించడం ఎలా? నిపుణులు సూచించే కొన్ని టిప్స్ మీకోసం!**




అదేం విచిత్రమో గానీ.. కొందరికి ఇలా పుస్తకం ముందు కూర్చొని కొన్ని పేజీలు తిప్పగానే నిద్ర ముంచుకొచ్చేస్తుంటుంది. పరీక్షల సమయంలో ఇలాగైతే కష్టమే కదా! తక్కువ సమయంలోనే ఎక్కువ సబ్జెక్టులు చదవాలంటే అయ్యే పని కాదు. మరి, ఈ ఇబ్బందిని అధిగమించడం ఎలా? నిపుణులు సూచించే కొన్ని టిప్స్ మీకోసం!

**టీనేజర్లలో ఈ నైపుణ్యాలుంటే.. తిరుగులేని కెరీర్!**

చదివేటప్పుడు కూర్చొనే విధానం కూడా ఎంతో ముఖ్యం. చాలా మంది టేబుల్‌పై పుస్తకాలు పెట్టుకుని.. కుర్చీలో కూర్చుని చదువుతుంటారు. నిజానికి ఇది చాలా అనువైన పద్ధతే. కానీ, కొందరు మాత్రం మంచం మీద కూర్చుని లేదా పడుకొని చదువుతుంటారు. ఇలా చేయడం వల్ల శరీరం విశ్రాంతిని కోరుకుని.. త్వరగా నిద్ర ముంచుకొచ్చేస్తుంటుంది. కూర్చొని చదువుతున్నప్పుడు తరచూ నీళ్లు తాగడం అలవాటు చేసుకోండి. బాడీని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలి. డీహైడ్రేట్ అయితే.. అలసట, తలనొప్పికి గురై చురుకుదనాన్ని కోల్పోతారు. కొందరైతే రాత్రి సమయంలో బెడ్ లైటు వెలుగులోనే చదువుతుంటారు. దీంతో వెలుతురు తక్కువై చురుగ్గా ఉండలేరు. తద్వారా మగతగా అనిపించి త్వరగా నిద్ర ముంచుకొచ్చే అవకాశాలు ఎక్కువ. అతిగా తిని చదవడానికి కూర్చోవడం వల్ల మగతగా ఉండి కళ్లు మూతలు పడతాయి. చదవడానికి ముందు.. అవసరమైన దానికంటే కాస్త తక్కువగా తినడమే ఉత్తమం. దీంతో మత్తు ఆవరించకుండా చురుగ్గా ఉండగలుగుతారు. పగటిపూట కళ్లు మూతలు పడుతున్నాయంటే అర్థం.. రాత్రి సరిగా నిద్రపోలేదనే కదా! రాత్రుళ్లు తగినంత నిద్ర ఉండేలా చూసుకోండి. త్వరగా నిద్రపోయి వేకువజామునే లేవడం వల్ల కూడా ప్రయోజనాలు అనేకం. అప్పుడే మెదడు చురుగ్గా ఉండటమే కాదు.. ఆ సమయంలో చుట్టుపక్కల వాతావరణమూ నిశ్శబ్దంగా, ప్రశాంతంగా ఉంటుంది. పరీక్ష సమయంలో వేకువజామున లేచి చదవడం అవసరమవుతుంది. అలాంటప్పుడు మధ్యాహ్నం పూట నిద్ర వస్తుంటుంది. అప్పుడు కాసేపు కునుకు తీస్తే ప్రయోజనం. ఆ తర్వాత రెట్టింపు ఉత్సాహంతో మీ పఠనాన్ని కొనసాగించవచ్చు. చదివేటప్పుడు కునుకు రాకుండా ప్రొటీన్ బార్లు, చాక్లెట్లు, నట్స్ వంటివి అందుబాటులో ఉంచుకోండి. వీటివల్ల శరీరం తొందరగా నిద్రావస్థలోకి జారుకోదు. వీటిని తినడం వల్ల శక్తీ లభిస్తుంది. మగతగా అనిపించినప్పుడు టీ, కాఫీ వంటివి తీసుకోవడం ద్వారా చురుకుదనం లభిస్తుంది. రాత్రుళ్లు ఆసక్తిగా, కాస్త తేలిగ్గా ఉండే సబ్జెక్టులను ఎంచుకుని చదవడం మంచిది. ఆసక్తిలేని వాటిని చదివితే విసుగు, ఆపై నిద్రా ముంచుకొస్తాయి. సాధారణంగా వేకువజామున మెదడు చురుగ్గా ఉంటుంది. అప్పుడే నిద్ర నుంచి లేవడం వల్ల శారీరకంగానూ ఉత్సాహంగా ఉంటారు. అందువల్ల ఈ సమయంలో క్లిష్టంగా ఉండే సబ్జెక్టులను చదివితే సులువుగా అర్థమవుతుంది. ఒకే పొజిషన్‌లో కూర్చొని ఎక్కువసేపు చదవడం వల్ల బద్ధకంగా, మత్తుగా అనిపిస్తుంటుంది. అలాంటప్పుడూ నిద్ర ముంచుకొస్తుంది. కుర్చీలో నుంచి లేచి.. కాస్త అటూఇటూ తిరగడం, కాళ్లూచేతులను కదిలించడం లాంటివి చేయడం ద్వారా చలాకీగా ఉండగలుగుతారు. నిద్ర ముంచుకొస్తున్నప్పుడు అప్పటికే చదివినదాన్ని ఒకసారి చూడకుండా రాయడానికి ప్రయత్నించండి. ఇలా రాయాలంటే.. అప్పటివరకూ చదివిన దాన్ని గుర్తుకు తెచ్చుకోవాలి. ఈ క్రమంలో బద్ధకం వదిలి మెదడు చురుగ్గా పనిచేయడం మొదలుపెడుతుంది. పైకి చదవడం మంచి చిట్కా. దీంతో మీ గొంతు మీకు స్పష్టంగా వినిపిస్తుంది. నిద్ర మత్తు వదిలి చురుగ్గా చదవగలుగుతారు.

## లాభాలతో మొదలైన స్టాక్ మార్కెట్లు

**సెన్సెక్స్ 350 పాయింట్లకు పైగా లాభంతో ట్రేడ్ అవుతుండగా.. నిఫ్టీ 24,900 మార్క్ పైన కదలాడుతోంది.**




**ముంబయి:** దేశీయ మార్కెట్లు సోమవారం లాభాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలకు తోడు.. దేశీయంగా వెలువడుతున్న కంపెనీల త్రైమాసిక ఫలితాలు సూచీల సెంటిమెంట్‌ను బలపర్చాయి. దీంతో నేటి ట్రేడింగ్‌ను సూచీలు ఉత్సాహంగా ప్రారంభించాయి. సెన్సెక్స్ 350 పాయింట్లకు పైగా లాభంతో ట్రేడ్ అవుతుండగా.. నిఫ్టీ 24,900 మార్క్ పైన కదలాడుతోంది. ఉదయం 9.30 గంటల ప్రాంతంలో సెన్సెక్స్ 353 పాయింట్ల లాభంతో 81,577.88 వద్ద, నిఫ్టీ 62 పాయింట్ల లాభంతో 24,915 వద్ద కొనసాగుతున్నాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ 84.06గా ట్రేడ్ అవుతోంది. నిఫ్టీలో టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టాటా స్టీల్, హిందాల్కో, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ షేర్లు రాణిస్తున్నాయి. టాటా కన్స్యూమర్, కొటక్ మహీంద్రా బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, బ్రిటానియా, హిందుస్థాన్ యునిలివర్ షేర్లు ఒత్తిడికి గురవుతున్నాయి. గత శుక్రవారం అమెరికా మార్కెట్లు లాభాలతో ముగిశాయి. చైనా వడ్డీరేట్లను తగ్గించడంతో ఆసియా మార్కెట్లు సానుకూలంగా కదలాడుతున్నాయి. త్రైమాసిక ఫలితాల ఎఫెక్ట్‌తో టెక్ మహీంద్రా షేర్లు రాణిస్తున్నాయి. 3శాతానికి పైగా లాభాల్లో ట్రేడ్ అవుతున్నాయి. అటు హెచ్‌డీఎఫ్ బ్యాంక్ షేర్లు కూడా లాభాల్లో ఉన్నాయి. జేఎం ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్‌పైన ఆర్‌బీఐ ఆంక్షలు ఎత్తివేసింది. దీంతో నేటి మార్కెట్‌లో ఈ కంపెనీ షేర్లు రాణిస్తున్నాయి. ఈ వారంలో హ్యుందాయ్ మోటార్ ఐపీఓ లిస్టింగ్‌కు రానుంది. ఈ కంపెనీ రూ.27,870 కోట్ల ఐపీఓకు 2.37 రెట్ల స్పందన లభించింది.

## ఆ పేలుడు వెనుక ఖలిస్థానీ గ్రూప్ హస్తం..

**దిల్లీలోని రోహిణీ ప్రాంతంలోని పేలుడు వెనుక ఓ ఖలిస్థానీ గ్రూప్ హస్తం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి టెలిగ్రామ్‌లో కొన్ని అనుమానాస్పద సందేశాలను గుర్తించారు.**

దిల్లీలోని రోహిణి ప్రశాంత్ విహార్ ప్రాంతంలో సీఆర్పీఎఫ్ పాఠశాల వద్ద పేలుడుకు 'జస్టిస్ లీగ్ ఇండియా' అనే ఖలిస్థానీ అనుకూల గ్రూపు బాధ్యతను తీసుకొంది. దీనికి సంబంధించిన మెసేజ్‌లు కొన్ని టెలిగ్రామ్ గ్రూపుల్లో ప్రత్యక్షమైనట్లు దిల్లీ పోలీసులు పేర్కొన్నారు. ఈ గ్రూపులకు సంబంధించిన సమాచారం ఇవ్వాలని టెలిగ్రామ్‌కు ఇప్పటికే అధికారులు లేఖలు రాశారు. ఖలిస్థానీ వేర్పాటువాదులను మట్టుబెట్టడానికి ప్రతీకారంగా దుండగులు ఈ చర్యను చేపట్టినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ పేలుడు క్లిప్‌తోపాటు "కొందరు గూండాలతో భారత నిఘా ఏజెన్సీ మా సభ్యుల నోరుమూయించాలని చూస్తే.. ప్రపంచంలో వారే మూరు?లు. మేము వారికి ఎంత దగ్గరగా ఉన్నామో ఏమాత్రం ఊహించలేరు. ఏక్షణమైనా దాడి చేయగల సత్తా మాదగ్గర ఉంది. ఖలిస్థాన్ జిందాబాద్" అనే సందేశాన్ని టెలిగ్రామ్‌లో పోస్టు చేశారు. పోలీసుల దర్యాప్తులో మాత్రం ఎటువంటి ఆర్గనైజేషన్ గ్రూప్ పేరు వెల్లడికాలేదు.

# హెజ్‌బొల్లా ఆర్థిక మూలాలపై ఇజ్రాయెల్ టార్గెట్..

**ఖాళీ అవుతోన్న బీరుట్ నగరం**

**హెజ్‌బొల్లా ఆర్థిక మూలాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులకు పాల్పడుతోంది. దీంతో బీరుట్ నగర వాసులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు.**



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. హమాస్ అధినేత యాహ్యా సిన్వర్‌ను చంపిన నేపథ్యంలో ఇజ్రాయెల్‌పై ప్రతీకార దాడులకు దిగుతామని లెబనాన్‌లోని హెజ్‌బొల్లా ఇటీవల హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే టెల్ అవీవ్ మరిన్ని భీకర దాడులకు సిద్ధమైంది. ఈసారి హెజ్‌బొల్లా ఆర్థిక మూలాలపై గురిపెట్టింది. రానున్న గంటల్లో బీరుట్ సహా లెబనాన్ వ్యాప్తంగా పెద్ద ఎత్తున బాంబు దాడులకు పాల్పడనున్నట్లు ప్రకటించింది. "హెజ్‌బొల్లా ఉగ్ర కార్యకలాపాలకు ఆర్థికంగా అండగా ఉండే ప్రాంతాలకు సమీపంలో ఉన్న ప్రజలు వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోవాలి" అని ఇజ్రాయెల్ మిలిటరీ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ హెచ్చరికలు జారీ చేశారు. లెబనాన్ వ్యాప్తంగా ఉన్న 'అల్ ఖర్ద్ అల్ హసన్' బ్రాంచీలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తామని వెల్లడించారు. 'అల్ ఖర్ద్ అల్ హసన్' అనేది లైసెన్స్ లేని గ్రే-మార్కెట్ బ్యాంక్. హెజ్‌బొల్లాకు నిధులు సమకూర్చే ప్రధాన ఆర్థిక వనరుగా పనిచేస్తోంది. లెబనాన్ వ్యాప్తంగా దీనికి దాదాపు 30 బ్రాంచీలు ఉన్నాయి. ఇందులో సగం బీరుట్‌లోని అత్యంత రద్దీ అయిన ప్రదేశాలు, నివాస సముదాయాల్లోనే ఉండటం గమనార్హం. ఇజ్రాయెల్ హెచ్చరికలు వచ్చిన కాసేపటికే బీరుట్‌లోని పలు ప్రాంతాల్లో భారీగా పేలుడు శబ్దాలు వినిపించాయి. శివారు ప్రాంతాల్లోని దాదాపు 11 ప్రాంతాల్లో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. నగరంలోని ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలోనూ దాడులు జరిగాయి. మరోవైపు హెచ్చరికల నేపథ్యంలో బీరుట్‌లోని వేలాది మంది ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లిపోతున్నారు. ప్రాణభయంతో మూకుమ్మడిగా వీధుల్లోకి రావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

## మత్తెక్కించే డ్రగ్స్.. మైమరిపించే మగువలు

**పబ్‌లలో అసాంఘిక కార్యకలాపాలు...కేసులు నమోదు చేసినా మారని నిర్వాహకులు**

**గచ్చిబౌలి పబ్‌లో డ్రగ్స్ తీసుకొని దొరికిన ప్రబుద్ధులు. మాదాపూర్ పబ్‌లో నవ్వుతూ పలకరించి జేబులు గుల్లచేసే అందమైన అమ్మాయిలు. బంజారాహిల్స్ బార్‌లో విదేశీ యువతుల నగ్న.. అర్థనగ్న నృత్యాలు.**



**గచ్చిబౌలి పబ్‌లో డ్రగ్స్ తీసుకొని దొరికిన ప్రబుద్ధులు. మాదాపూర్ పబ్‌లో నవ్వుతూ పలకరించి జేబులు గుల్లచేసే అందమైన అమ్మాయిలు. బంజారాహిల్స్ బార్‌లో విదేశీ యువతుల నగ్న.. అర్థనగ్న నృత్యాలు. నగరంలోని పలు పబ్‌లు, బార్‌లు వినోదం ముసుగులో విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నాయి. కుర్రకారును ఆకట్టుకునేందుకు దేశ, విదేశాల నుంచి అందమైన మగువలను రప్పిస్తున్నాయి.. తమను తాము మరచిపోయే సింథటిక్ డ్రగ్స్‌ను రుచిచూపుతున్నాయి. పలుమార్లు టీజీన్యాబ్, పోలీసులు, ఆబ్కారీ యంత్రాంగం తరచూ దాడులు చేసి కేసులు నమోదుచేస్తున్నా.. నిర్వాహకులు తీరుమార్చుకోవట్లేదు. కాసులు ఎదజల్లి మళ్లీ అనుమతులు తెచ్చుకుంటున్నారు.**

**హైదరాబాద్ :** వలపు వల.. జేబుగుల్ల: మాదాపూర్, బంజారాహిల్స్.. గచ్చిబౌలి ఇలా ఖరీదైన ప్రాంతంలో పబ్‌కు ఒంటరిగా వెళ్లారా.. కాస్త 'రిలాక్స్' అవ్వాలనే సమయంలో పక్కనే కూర్చున్న అందమైన యువతి పలకరింపు వినిపిస్తుంది. చిరునవ్వుతో ఆరా తీస్తుంది. తన మిత్రుడు వస్తానని చెప్పి ఎక్కడో చిక్కాడంటూ నమ్మిస్తుంది. మాటలతో మాయచేసి సరదా సంభాషణ నుంచి వలపు వాకిట్లోకి తీసుకెళ్తుంది. ఛీర్స్.. డ్యాన్స్.. అపై రొమాన్స్ అంటూ ఊరించి.. తేరుకునేలోపు మాయమవుతుంది. పబ్ నిర్వాహకులు వేలల్లో బిల్లు చేతిలో పెట్టి అతని ముక్కు పిండి మరీ వసూలు చేస్తారు.. గత కొద్ది రోజులుగా నగరంలో కొనసాగుతున్న దందాపై పోలీసులు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నా కొందరు యజమానులు తమ తీరు మార్చుకోవడం లేదు.. గోవా, ముంబయి తరహాలో నగరంలోని పలు పబ్‌లు ఇతర రాష్ట్రాల యువతులు, మహిళలకు ఉచిత ప్రవేశం కల్పించి.. కమీషన్ ఆశచూపి ఒంటరిపక్షులను యథేచ్ఛగా దోచుకుంటున్నారు. లెస్పాబ్ పబ్‌లో ఇదే తరహాలో నిర్వాహకులే అమ్మాయిలను తీసుకొచ్చి కస్టమర్లతో అధికంగా మద్యం తాగి బిల్లు పెరిగేలా దందా చేశారు. బంజారాహిల్స్‌లోనూ ఒక పబ్‌లో అమ్మాయిలను తీసుకొచ్చి దందా చేస్తున్నట్లు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా టాస్ పబ్ వ్యవహారంలోనూ ఇదే చోటుచేసుకొంది. దాదాపు 42 మందిలో 22మంది యువతులు, 20 మంది వివాహితులు శనివారం రాత్రి నిర్వహించిన పోలీసుల దాడుల్లో దొరికారు. వీరిలో చాలామంది గృహిణులున్నారు. ఆర్థిక అవసరాలకు పబ్‌కు వెళ్లి కాసింత సమయం అక్కడున్న వారిని తమ నృత్యాలతో రంజింపచేస్తున్నారు. వారితో కలిసి మద్యం సేవించి బిల్లును రెట్టింపు చేసి కమీషన్ తీసుకుంటున్నామంటూ పోలీసుల ఎదుట వాపోయారు.

**సామాజిక మాధ్యమాలకు దూరంగా..** గోవా, ముంబయి, దిల్లీ, పుణె, బెంగళూరు వంటి నగరాల్లో కొన్ని పబ్బులు, బార్లలో యువతులు ప్రత్యేకంగా నృత్యాలు చేయడానికి వస్తుంటారు. రూ.2–3వేలు ఇచ్చే ఒప్పందంతో రప్పిస్తున్నారు. కొన్ని పబ్‌లు ముజ్రాపార్టీకి ముంబయినుంచి హిజ్రాలను రప్పిస్తున్నారు. విదేశీ యువతుల నృత్యాన్ని ఆస్వాదించేందుకు ప్రత్యేక రుసుం వసూలు చేస్తున్నారు.

**నవ్వుకు చిక్కి కేసుల్లో ఇరుక్కోవద్దు:** పబ్‌కు వెళ్లే సమయంలో అక్కడి పరిస్థితులను ముందుగా తెలుసుకొని వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. పరిచయం లేని యువతులు, మహిళలు వచ్చి మాట, మందు కలిపితే ముందుగానే పోలీసులకు సమాచారం ఇవ్వాలంటున్నారు. గతంలో రాడిసన్ బ్లూ ప్లాజా హోటల్‌లో మాదకద్రవ్యాల పేరుతో పోలీసులు దాడి చేసి దాదాపు 200 మందిని బంజారాహిల్స్ ఠాణాకు తరలించారు. బంజారాహిల్స్‌లోని ఆఫ్టర్ 9 పబ్‌లోనూ ఇదే తరహాలో 175 మందిని, టాస్ పబ్‌లో 142 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చీకటి కార్యకలాపాలకు పాల్పడే పబ్‌లు, బార్‌లను సీజ్ చేయమని నగర సీపీ సీవీ ఆనంద్ స్పష్టమైన ఆదేశాలిచ్చినట్టు తెలుస్తోంది.

## పచ్చదనం.. అక్కడ ప్రమాదకరం

**పచ్చదనం పెరిగితే మానవాళికి మంచిదే కదా... ప్రపంచమంతా ఇదే జరగాలని కోరుకుంటున్నాంగదా... పర్యావరణ మార్పులను తట్టుకోవటానికి పచ్చదనం కావాలనుకుంటున్నాంగదా.**

పచ్చదనం పెరిగితే మానవాళికి మంచిదే కదా... ప్రపంచమంతా ఇదే జరగాలని కోరుకుంటున్నాంగదా... పర్యావరణ మార్పులను తట్టుకోవటానికి పచ్చదనం కావాలనుకుంటున్నాంగదా... మరి... పచ్చదనం పెరుగుతోందంటే.. ఈ ఆందోళనేంటి?



అనుకుంటున్నారా... రండి... శాస్త్రవేత్తలను ఆందోళనకు గురిచేస్తున్న ఆ పచ్చదనం సంగతేంటో చూద్దాం! భూగోళంపై హిమగోళంగా పిలిచే అంటార్కిటికాకు ప్రత్యేకస్థానముంది. సాధారణంగా ఇదంతా మంచుతో కప్పబడి ఉంటుంది. హిమానీనదాలు, మంచు, రాళ్లతో నిండి ఉంటుంది. భూమిపై అత్యంత చల్లనైన ప్రాంతమిది. ఇక్కడ మొక్కలు మొలవటం అంత సులభం కాదు. అత్యంత క్లిష్టమైన ఈ వాతావరణ పరిస్థితుల్లో మొలిచే కొన్ని ప్రత్యేకమైన వేళ్లలేని కాండంగల... నాచులాంటి పచ్చని మొక్క కణజాలం మాత్రం ఉంటుంది. అదీ అక్కడక్కడ మాత్రమే! అలాంటిది... ఈ పచ్చదనం ఇప్పుడు విపరీతంగా పెరుగుతోందని నేచర్ జియోసైన్స్‌లో ప్రచురించిన అధ్యయనం వెల్లడించింది. బ్రిటిష్ అంటార్కిటిక్ సర్వే శాస్త్రవేత్తలతో పాటు... ఎక్సెటర్, హర్ట్‌ఫోర్డ్‌షైర్ విశ్వవిద్యాలయాల పరిశోధకులు కలసి అంటార్కిటికాలో పర్యావరణ మార్పులపై ఈ అధ్యయనం చేశారు. సూర్య కిరణాలను పరావర్తనం చెందించటం అంటార్కిటికా ప్రత్యేకత. పచ్చదనం పెరుగుతోందంటే ఆ శక్తి సన్నగిల్లుతోందని అర్థం! 1986లో చదరపు కిలోమీటరుకంటే తక్కువగా ఉన్న ఈ పచ్చదనం... 2021 నాటికి... 12 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించింది. అంటే... పదింతలకంటే ఎక్కువ పెరిగింది. ఎంతగా అంటే.. 2016 నుంచి 2021 మధ్య ఇది 30శాతం పెరిగింది. ఐదేళ్లలోనే 4లక్షల మీటర్ల మేర పచ్చదనం విస్తరించింది. పచ్చదనం పెరుగుతోందంటే... అంటార్కిటికాలో మంచు తగ్గుదలకు సంకేతం! తద్వారా సాధారణ భూమి పెరుగుతుంది. అంటే... ఇప్పటిదాకా కేవలం సంక్లిష్ట పరిస్థితుల్లో మాత్రమే అక్కడక్కడా పెరిగే మొక్కలకు తోడు... మామూలు చోట్ల పెరిగే, పర్యాటకుల ద్వారా వచ్చే ఇతర జీవజాలం కూడా పెరగటం మొదలవుతుంది. స్థానిక జీవజాలం ప్రమాదంలో పడుతుంది. అంటే పర్యావరణ మార్పుల ప్రభావం మొదలైందన్నమాట! ఇప్పటికే ఆ ప్రభావాన్ని శాస్త్రవేత్తలు గమనిస్తూ వస్తున్నారు. గత కొద్దికాలంగా అంటార్కిటికాలో భూమిపై మరెక్కడా లేనంత రేటులో ఉష్ణోగ్రత పెరుగుతోంది. ఎప్పుడూ మైనస్‌లో ఉండే ఉష్ణోగ్రతలు... వేసవిలో వేడిగాలులతో 10 డిగ్రీల సెల్సియస్‌గా నమోదవుతున్నాయి. వేడి పెరిగితే హిమానీనదాలు కరుగుతాయి. సముద్రమట్టాలు పెరుగుతాయి. అందుకే... ఇప్పటికీ అంటార్కిటికా మంచుతోనే కప్పబడి ఉన్నప్పటికీ... ఈ పచ్చదనంలో అనూహ్య మార్పులు శాస్త్రవేత్తలను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

# తీరనున్న కొత్త పేర్ల ప'రేషన్'?

**త్వరలో నమోదు ప్రక్రియ...డిజిటల్ కార్డులు కొలిక్కి రాగానే కీలక నిర్ణయం**

**ఒక కుటుంబానికి రేషన్ కార్డుంది.. రేషన్ మాత్రం భార్యాభర్తలకే వస్తోంది..వారి ఇద్దరు పిల్లలకు రావట్లేదు.**

**హైదరాబాద్:** ఒక కుటుంబానికి రేషన్ కార్డుంది.. రేషన్ మాత్రం భార్యాభర్తలకే వస్తోంది..వారి ఇద్దరు పిల్లలకు రావట్లేదు. మరో కుటుంబంలో మెట్టినింట రేషన్‌కార్డులో కోడలి పేరు చేరలేదు. అలాగని పుట్టినింట కార్డులోనూ లేదు. పెళ్లయి అత్తారింటికి వెళ్లాక ఆమె పేరును పుట్టింటి కార్డులోంచి తొలగించారు... సంవత్సరాలుగా ఉన్న ఈ సమస్యకు త్వరలో పరిష్కారం లభించనున్నట్లు పౌరసరఫరాలశాఖ వర్గాల సమాచారం. రేషన్‌కార్డుల్లో అర్హులైన కొత్త కుటుంబ సభ్యుల పేర్లను చేర్చేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిసింది. "ఫ్యామిలీ డిజిటల్ కార్డుల అంశం కొలిక్కి రాగానే ఈ విషయంపై కీలక నిర్ణయం ఉంటుంది. ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో అర్హులైన కుటుంబ సభ్యుల పేర్లను చేర్చే ప్రక్రియ మొదలవుతుంది. ఆ తర్వాత నూతన రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది' అని ఉన్నతాధికారి ఒకరు చెప్పారు. రేషన్ కార్డుల్లో అర్హుల పేర్లను చేర్చాలని రాష్ట్రంలో లక్షల కుటుంబాలు మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు




చేసుకున్నాయి. ప్రభుత్వ అనుమతి లేకపోవడంతో పౌరసరఫరాల శాఖ ఇన్నాళ్లూ వాటిని పరిశీలించలేదు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 11.08 లక్షల దరఖాస్తులు అందాయి. వాటిని ఆమోదిస్తే ప్రభుత్వంపై ఎంత భారం పడుతుందన్న విషయంపై అధికారులు నివేదిక ఇచ్చారు. నెలకు సుమారు 9,890 టన్నుల బియ్యం అదనంగా కావాల్సి ఉంటుందని.. రూ.37.40 కోట్ల భారం పడుతుందని పౌరసరఫరాల శాఖ అధికారులు అంచనా వేసినట్లు తెలిసింది. తొలుత ఫ్యామిలీ డిజిటల్ కార్డులు వచ్చాక.. ప్రస్తుత రేషన్ కార్డులు, అందులోని లబ్ధిదారుల సమాచారం అంతా అందులో చేరిపోయేలా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించనున్నట్లు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుతో రేషన్ దుకాణానికి వెళ్లి అక్కడ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే చాలు..ఆ కుటుంబానికి ఏ సరకులకు, ఎంత పరిమాణానికి అర్హత ఉంది అన్న వివరాలు తెలిసిపోతాయి. ఆ మేరకు రేషన్ ఇస్తారు. తర్వాత అర్హత కలిగిన కుటుంబ సభ్యులను చేర్చే దరఖాస్తుల్ని పరిశీలించి ఆమోదిస్తే.. వారి సమాచారం కూడా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల్లో చేరిపోతుందని పౌరసరఫరాల శాఖ వర్గాలు తెలిపాయి.

APTEL 2022 / 16169
పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

# రక్తదానం మరొకరికి ప్రాణదానమవుతుంది

## - డీఎస్పీ శ్రీనివాసులు

**ధర్మవరం ప్రతినిధి, అక్టోబర్ 21, పల్లె సాక్షి:** రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా కన్నా వెంకటేష్ మాట్లాడుతూ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలో కళా జ్యోతి సర్కిల్ దగ్గర గవర్నమెంట్ హై స్కూల్ నందు పోలీసు అమరవీరులతో దినోత్సవ సందర్భంగా రజిని ట్రస్టు, రక్త బంధం ట్రస్టు ఆధ్వర్యంలో ధర్మవరం పోలీస్ వారి సహకారంతో విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా సబ్ డివిజన్ పోలీస్ అధికారి శ్రీనివాసులు, వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్, టూ టౌన్ సిఐ రెడ్డప్ప, రూరల్ ఏఎస్ఐ, ఎన్ నాగరాజు, 16వ వార్డు కౌన్సిలర్ కేత లోకేష్ సమక్షంలో దాదాపు 74 మంది రక్త దానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వన్ టౌన్ సిఐ పి నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల దినోత్సవ సందర్భంగా ధర్మవరం పట్టణంలో ఘనంగా అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది అలాగే పట్టణంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి సమాజం కోసం భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తాం ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. కన్నా వెంకటేష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోనూ రక్తదానం గొప్పది. ఈరోజు ఇంత కార్యక్రమం విజయ వంతం చేసిన అందరికీ ధన్యవాద ములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు సబ్ డివిజన్ పోలీస్ అధికారి శ్రీనివాసులు, వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్, టూ టౌన్ సిఐ రెడ్డప్ప, రూరల్ ఏ ఎస్ ఐ నాగరాజు, కేత లోకేష్. హెచ్డిఎఫ్ బ్యాంక్ సుబ్బరాయుడు, సిబ్బంది రజిని, ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేష్ రక్త బంధం ట్రస్టు సభ్యులు ఉదయ్ కుమార్ జయప్రకాష్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు



# నేడు బెల్లంకొండలో ఆధార్ క్యాంప్

**బెల్లంకొండ అక్టోబర్ 21,పల్లె సాక్షి,** గ్రామ వార్డు సచివాలయల పరిధిలో ఆధార్ క్యాంపులు ప్రభుత్వ సర్కులర్ ననుసరించి నేటి నుండి 25వ.తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఈఓపిఆర్డి, బి.వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.22న బెల్లంకొండ గ్రామ సచివాలయంలో 23న న్యాచిట్యాల సచివాలయంలో 24న చంద్రాజుపాలెం 25న మన్నె సుల్తాన్ పాలెం సచివాలయాల్లో ఆధార్ క్యాంప్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.కొత్త ఆధార్ కార్డులు ఆధార్ తీసుకొని పదేళ్ల దాటిన వారికి బయోమెట్రిక్ అప్డేట్,ఇంటి అడ్రస్ వయస్సు పేరు మార్పు ఫోన్ నెంబర్ అప్డేట్,ఐదేళ్లలోపు చిన్నారులకు బాల ఆధార్ కార్డులు జారీ వంటి సేవలు ఈ మొబైల్ క్యాంపులో అందించనున్నారని వారు పేర్కొన్నారు.ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం

**ప్రజా చైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ అబ్దుల్ రహిమాన్, వ్యవసాయ ఏడి.కృష్ణయ్య**

**ధర్మవరం ప్రతినిధి, అక్టోబర్ 21, పల్లె సాక్షి:** ధర్మవరం పట్టణంలోని గోట్లురు రైతు సేవా కేంద్రంలో ధర్మవరం మండల వ్యవసాయ శాఖ సిబ్బందికి సచివాలయ సిబ్బందికి సమాచారం హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని సమాచార హక్కు ప్రజా చైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ అబ్దుల్ రెహ్మాన్ వ్యవసాయ శాఖ ఏడి.కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం యొక్క ప్రాధాన్యత, చట్టంలోని పలు అంశాలను సిబ్బందికి వివరించడం జరిగింది. సమాచారం ఇవ్వడంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రత్యేకంగా వివరించామని తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచారం భద్రపరచాలని తర్వాత వచ్చే వారికి అప్పగించారని తెలపడం జరిగిందన్నారు. అంతేకాకుండా సమాచార హక్కు చట్టం సమాచారం రిజిస్టర్లు నిర్వహించాల్సిందిగా తాము సూచించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముస్తఫా సమాచార హక్కు ప్రజా చైతన్య వేదిక సభ్యులు ఆయాజ్ భాష, లింగమయ్య, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

**ఏపీ సేవా సర్వీసులను క్లియర్ చేయండి**

**పిజిఆర్ఎస్ కు 211 విజ్ఞప్తులు...జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల అక్టోబర్ 21, పల్లె సాక్షి:** రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక సద్ధ తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం – (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ ఎ. పద్మజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అధికారులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సియం కార్యాలయం నుండి వచ్చిన ప్రజా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఫిర్యాదులకు సంబంధించి సరియైన ఎండార్స్మెంట్ ఇవ్వడం లేదని 72 గంటలకు మించి ఒక్క గ్రీవెన్స్ కూడ పెండింగులో ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. రీఓపెన్ అయిన ఫిర్యాదులు, సరైన ఎండార్స్ చేయని అధికారులకు మెమోలు జారీ చేయాలని డిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదు ఏదేని శాఖకు సంబంధించినది కాకపోతే సంబంధిత శాఖకు తక్షణమే ఫార్వర్డ్ చేయాలని అధికారులను ఆదేశించారు. 24 గంటలు, 48 గంటలు, 72 గంటలలో పెండింగ్లో ఉన్న 46 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏపీ సేవా సర్వీసులకు సంబంధించి 1337 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వెంటనే క్లియర్ చేయాలన్నారు.








**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు...** 1)అవుకు మండలం ఎనకండ్ల గ్రామం నివాసి ఎం రామయ్య సర్వేనెంబర్ 492లో మా నాన్నగారి పేరిట ఉన్న ఎకరా పొలం గత 13 సంవత్సరాల నుండి మా తమ్ముడు అనుభవిస్తున్నాడని సంబంధిత పొలాన్ని ఇద్దరు అన్నదమ్ములకు పంచాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. 2) గడివేముల మండలం గడిగిరెవుల గ్రామ ప్రజలు ప్రమాదకరంగా శిథిలావస్థలో ఉన్న నీళ్ల ట్యాంక్ ని కూల్చివేసేందుకు చర్యలు తీసుకోవాలనివ్కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 211 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు విభిన్న ప్రతిభావంతులైన ప్రత్యేక అవసరాలు గల ఐదు మంది బదిరులకు టచ్ స్క్రీన్ ఫోన్ లను, ఒకరికి లాప్టాప్ ను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అందజేశారు.

# పామూరు పీసీ పల్లిలో ప్రజా దర్బార్ వాయిదా

**కనిగిరి ప్రతినిధి, అక్టోబర్ 21, పల్లె సాక్షి:** ప్రజా సమస్యల పరిష్కారం చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ మంగళవారం జరగబోయే పామూరు మండలం, పీసీ పల్లి మండలానికి సంబంధించిన కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధి సోమవారం తెలిపారు. ఒంగోలులో జరిగే జడ్పీ సమావేశంకు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వెళ్తున్న కారణంగా వాయిదా వేయడం అయినది....




# పంట పొలాలను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి

**పొదిలి ప్రతినిధి, అక్టోబర్ 21, పల్లె సాక్షి:** ఇటీవల పొదిలి మండలంలో కురిసిన భారీ వర్షాలు నేపథ్యంలో పంట పొలాల దెబ్బతిన్నాయని మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయాధికారి జైను లబ్దిన్ పర్యటించి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు.మండలంలో రైతులకు ఏదైనా పంట పొలాల విషయంలో సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. మండలంలోని పలు గ్రామాలలో సీజన్ ప్రకారం పంటలు ఏ విధంగా ఉండాలని అవగాహన కార్యక్రమాల గురించి రైతులకు తెలియజేశారు.ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని రైతుల కోసం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పంట పొలాల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపిన వ్యవసాయ అధికారికి మండలంలోని రైతులు ధన్యవాదాలు తెలిపారు.భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటల రైతులకి ప్రభుత్వం నుండి త్వరలో నష్టపరిహారం అందేలా అధికారులు దృష్టికి తీసుకెళ్తానని వ్యవసాయ అధికారి తెలిపారు.



**మేరుగ నాగార్జున బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి**

# హాజరైన బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి



**దర్శి ప్రతినిధి, అక్టోబర్ 21, పల్లె సాక్షి:** బాపట్ల జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మేరుగ నాగార్జున పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ , దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

**విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరుల**

# త్యాగాలు చిరస్మరణీయం

**జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా ఎస్పీ**

**పోలీసు అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా ఎస్పీ**

**విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం**

**దేశ, రాష్ట్ర శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణ త్యాగాలు చేసి అమరులైన 216 మంది పోలీసులకు ఘన నివాళి**

**కర్నూలు అక్టోబర్ 21, పల్లె సాక్షి:** విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం మన భాధ్యత , వారు చేసిన త్యాగాలు, సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి, జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ లు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సంధర్భంగా సోమవారం స్ధానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెరేడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పెరేడ్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్ స్మృతి పరేడ్ కు హాజరై, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులను స్మరించుకుంటూ, నివాళులర్పిస్తూ ఈరోజు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం జరుగుతుందన్నారన్నారు. భారత్–చైనా సరిహద్దుల్లోని ఆక్సయ్ చిన్ ప్రాంతంలో 16 వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్యన ఉన్న హాట్ స్ప్రింగ్స్ వద్ద విధులు నిర్వహిస్తూ ప్రాణాలను కోల్పోయారన్నారు. ఆ రోజు నుండి అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. దేశ సరిహద్దుల్లోనే కాదు, అంతర్గతంగా ప్రతి రాష్ట్రంలో , జిల్లాలలో, గ్రామాలలో భద్రతకు పోలీసులను ఏర్పాటు చేసుకున్నామన్నారు. అన్ని వ్యవస్థల కంటే పోలీసు వ్యవస్థలో పని చేయడం చాలా కష్టతరం, 24 గంటలు పని చేయాల్సి ఉంటుందన్నారు.రోడ్డు ప్రమాదాలు, ఫైర్, ఏదైనా ప్రాణ నష్టం జరిగినప్పుడు వెంటనే స్పందించేది పోలీసులేనన్నారు. ప్రజల, ధన, మాన , ప్రాణాలను కాపాడడంలో ఎటువంటి సంకోచం లేకుండా పోలీసులు ముందుకు వెళతారని, అటువంటి పోలీసుల త్యాగాలను గుర్తు చేసుకోవడం, అమరులకు నివాళులు అర్పించడం మనందరి భాధ్యత అన్నారు. ప్రజలకు అండగా ఉంటూ, భద్రత కల్పించడానికి మేము ఉన్నామనే భరోసా పోలీసుల ద్వారా ఏర్పడుతుందన్నారు. ఆ పోలీసుల త్యాగ నిరతిని ఈ రోజు మనం గుర్తు చేసుకోవాలసిన అవసరం ఉంది, ఆ భాధ్యత మన అందరి పై ఉందన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఎటువంటి సమస్యలున్నా, సహాయం కావాలన్నా తెలియజేస్తే అండగా ఉంటామన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి మాట్లాడుతూ మనకు రక్షణ కల్పిస్తూ ప్రాణాలు కోల్పోయిన పోలీసు అధికారుల ధైర్యసాహసాలు, దేశభక్తి మరియు విధేయతలను మేము గుర్తుంచుకుంటామన్నారు. గౌరవిస్తామన్నారు. దేశ , రాష్ట్ర , సరిహద్దు అంతర్గత భద్రత రక్షణలో పోలీసులు ప్రతిరోజూ సవాళ్లను ఎదుర్కొంటున్నారన్నారు. దేశ భద్రత కోసం రాత్రి , పగలు తేడా లేకుండా విధి నిర్వహణలో ప్రాణాలను ఫణంగా పెడుతూ , ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారన్నారు. పోలీసుల త్యాగాలు రాబోయే తరాలకు స్ఫూర్తినిచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తుందన్నారు. దేశ , రాష్ట్ర సరిహద్దుల్లో పోలీసులు విధి నిర్వహణలో ప్రాణ త్యాగాలు చేస్తూ ముందుకు పోవడం గర్వకారణమన్నారు. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ మాట్లాడుతూ 1959 సంవత్సరం అక్టోబరు 21 వ తేదీన భారత్ – చైనా సరిహద్దు లధఖ్లోని హాట్ స్ప్రింగ్ వద్ద పోలీసు పెట్రోలింగ్ పహారాలో ఉన్నటువంటి 10 మంది %జవ్రాఖీ% జవానుల పై శత్రువులు దాడి చేయగా, ధైర్యసాహసాలతో వారి పై ప్రతి దాడి చేస్తూ పోరాడి వీరమరణం పొందారన్నారు. స్వాతంత్ర్యం తరువాత దేశభద్రత కోసం పోలీసులు ప్రాణాలు అర్పించిన మొట్టమొదటి సంఘటన అన్నారు. ఒకరి కోసం చేసే త్యాగం ఉన్నతమైనదైతే ప్రజారక్షణ కోసం చేసే త్యాగం మహోన్నతమైనదన్నారు. వారు ఆ రోజు చేసిన త్యాగాలను గుర్తించి , గౌరవించి, దేశ వ్యాప్తంగా అమరవీరుల దినోత్సం ను ఈ రోజు జరుపుకుంటూ అమరవీరులకు శ్రద్ధాంజలి నిర్వహిస్తున్నామన్నారు. దేశ , రాష్ట్ర భద్రత కు పోలీసులు పగలనక, రాత్రి అనక విధి నిర్వహణలో ప్రజల శ్రేయస్సుకై ప్రాణాత్యాగం చేస్తున్నారన్నారు. అమరవీరులను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకుంటూ పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటున్నామన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించడం మరియు వారి కష్టాలకు అండగా నిలబడుతున్నామన్నారు. జిల్లా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతామన్నారు. 01.09.2023 నుండి 31.08.2024 నాటికి దేశవ్యాప్తంగా 216 మంది పోలీసులు వీరమరణం పొందారన్నారు. దేశ రక్షణ , శాంతిభద్రతలు కాపాడడంలో పోలీసుల సేవలు ఎంతో అమోఘమైనవన్నారు. అనంతరం దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన 216 మంది పోలీసుల పేర్లను ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ గారు చదివి వినిపించగా, వారందరికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, నివాళులర్పించి 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. అమర వీరుల కుటుంబాల వారిని జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జీ, జిల్లా ఎస్పీ శాలువతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తి పాటి నాగరాజు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, హెూంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ ఎం. మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిఎస్పీలు బాబు ప్రసాద్, శ్రీనివాసాచారి, శ్రీనివాస రావు, పోలీసు వేల్ఫేర్ డాక్టర్ శ్రీమతి స్రవంతి , పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు,పోలీసు అమరవీరుల కుటుంబాల వారు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్

**శాసనసభ్యులు ఉగ్ర నరసింహా రెడ్డి**

**ప్రజా దర్బార్ లో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు**

**కనిగిరి ప్రతినిధి, అక్టోబర్ 21, పల్లె సాక్షి:** కనిగిరి మండల కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో ఎక్కువగా రెవిన్యూకు సంబంధించి నటువంటి సమస్యలు ప్రజల నుండి అర్జీలు రూపంలో రావడం జరిగింది వాటిలో స్మశాన వాటికకు స్థలం కొరకు ఇంటి పట్టాలు అలాగే భూ ఆక్రమణలు జరిగాయని తదితరకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వచ్చినవి అంతేకాక ఇరిగేషన్ విద్యుత్తు పై ప్రజల నుండి అర్జీలు రావడం జరిగింది. ఇది ఇలా ఉంటే ఒక దివ్యంగుడు రెండు కాళ్లు పోలియోతో వచ్చి ఇంటి పట్టా మరి ఇల్లు కావాలని శాసనసభ్యుడికి ఆర్జీ రూపంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ కనిగిరి నందు అభివృద్ధి కార్యక్రమం జరగాలంటే ప్రజల నుండి కూడా స్పందన రావలసిందిగా ఉంటుందని ఆయన అన్నారు. ఏరియా హాస్పిటల్ లో జరిగినటువంటి మంచి అభివృద్ధిని ప్రతి ఒక్కరు చూడాలని అధికారులు కూడా సందర్శించాలని ఆయన కోరారు. అంతేకాక అధునాతనమైనటువంటి పరికరాలతో ఆపరేషన్ థియేటర్ ను తీర్చిదిద్దుతున్నట్లు ఆయన తెలిపారు. అన్ని విధాలుగా హాస్పిటల్ ని కార్పొరేట్ హాస్పటల్ గా తీర్చిదిద్దుతున్నట్టు ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలలో మంచి స్పందన వచ్చింది ప్రతి అర్జీదారునికి రసీదు ఇవ్వడం జరిగిందనీ అధికారులు ప్రతి అర్జీదారుని సమస్యను త్వరిత గతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎండిఓ తాసిల్దార్ డీఎల్పిఓ ఇరిగేషన్ పంచాయతీరాజ్ డిఈ లు ఎలక్ట్రిసిటీ డి ఈ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఐసిడిఎస్ వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

# ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**కనిగిరి ప్రతినిధి, అక్టోబర్ 21, పల్లె సాక్షి** కనిగిరి పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సోమవారం సి ఐ ఖాజావలి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అమరులైన పోలీసులకు ఘన నివాళులు అర్పించారు. అలాగే సిఐ,ఎస్ ఐ లు పోలీసు సిబ్బంది, స్వచ్ఛద సంస్థ ల ప్రతినిధులు, ప్రజలు విద్యార్థినీలు హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీసుల సేవలను వారు స్మరించుకున్నారు. ప్రజల రక్షణలో పోలీస్ సేవలు కీలకమని వారి సేవలను కనిగిరి శాసనసభ్యులు కొనియాడారు. వారి ప్రాణాలు అర్పించడం వల్లే సమాజంలో శాంతి, భద్రతలు కాపాడబడుతున్నాయి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పోలీస్ అమరవీరులు చూపిన ధైర్యం, క్రమశిక్షణ ప్రతి ఒక్క పోలీసు సిబ్బందికి ఆదర్శప్రాయమని, వారు చూపిన మార్గంలో కష్టాలను తట్టుకొని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పోలీస్ స్టేషన్ నుంచి చెప్పులు బజారు, ఎం ఎస్ ఆర్, వైఎస్ ఆర్ బజారు మీదుగా స్థానిక పామూరు బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ జరిగింది. ఇందులో అమరులైన పోలీస్ లకు వారంతా జోహార్లు అంటూ







పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సెంటర్ లో మానవహారం ఏర్పాటు చేసి అమరులైన వారి కోసం శ్రద్ధాంజలి ఘటిస్తూ, నివాళులర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సి ఐ ఖాజావలి మాట్లాడుతూ పోలీసులు ప్రజల రక్షణ కోసం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, సమాజంలో శాంతి భద్రతలను కాపాడేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ ప్రేరణాత్మకమని, వారి స్ఫూర్తితో పోలీసు శాఖ నిరంతరం ప్రజల కోసం సేవలందిస్తుందన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు వారం రోజులు పాటు జరుగుతాయని అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని ఎస్ ఐ లు శ్రీరామ్, కోటయ్య, మాధవరావు పోలీస్ సిబ్బంది, ఎన్ సి సి ఆఫీసర్ రత్నం, టి డి పి నాయకులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, ఫిరోజ్, పారా లీగల్ వాలంటీర్లు, ఎన్ జి ఓ ప్రతినిధులు మంద్రు రమేష్ బాబు, పి.నవకుమార్, రాజేష్, సలోమి, పోలీసు కుటుంబాలు, ఎన్ సి సి విద్యార్థులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సర్టిఫికెట్లు మిస్సింగ్

**సర్టిఫికెట్లు దొరికితే సమాచారం ఇవ్వండి...విద్యార్థి ఆవేదన వ్యక్తం**



**పెద్దకడబూరు,అక్టోబర్ 21 (టుడే పల్లెసాక్షి ):** మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన ఈడిగ శ్రీనివాసులు కూతురు ఈడిగా శ్రీలత అని అమ్మాయివి గత వారం రోజుల క్రితం ఆదోని నుండి పెద్దకడబూరు గ్రామానికి ఆటోలో ప్రయాణిస్తుండగా తన చేతి కవర్లో ఉన్న పదవ తరగతి మార్క్ జాబితా మరియు స్టడీ మిస్ అయినవి. 2020-2021 బ్యాచ్ ఏపీ మోడల్ స్కూల్ పెద్దకడబూరు. ఎవరికైనా దొరికితే దయచేసి మాకు అందించగలరని విద్యార్థి ప్రాదేయపడుతుంది. విద్యార్థి యొక్క సర్టిఫికేట్లు దొరికినచో వివరాలకు మా యొక్క సెల్ నెంబర్ 9959663894 ఈ నెంబర్కు తెలియజేయగలరు విద్యార్థి యొక్క తల్లిదండ్రులు కోరారు..

## నేలకొరిగిన వరి పంటను పరిశీలించిన తహశీల్దారు మల్లికార్జున

**మండల వ్యవసాయ అధికారి శేషాద్రి, విఆర్ఓ అయ్యప్ప .**

**నేరుగా రైతు పొలాలకు వెళ్లి పంటను పరిశీలించి జరిగిన నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్న అధికారులు .**

**తుఫాన్ కారణంగా వీదురు గాలికి హాని జరిగిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసిన బాధిత రైతులు.**



**కౌతళం పల్లెసాక్షి న్యూస్ అక్టోబర్ 21** మండల కేంద్రమైన నడిచాగి గ్రామంలో పంటలను పరిశీలించిన అనంతరం అధికారులు మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు అండగా ఉంటూ ఇక్కడ పరిస్థితి గురించి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని హామీ ఇచ్చారు. నష్టపోయిన రైతుల పొలాలకు విఆర్ఓ, విఏఓ తో అంచనా వేసి నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపిస్తామని తహశీల్దారు,మండల వ్యవసాయ అధికారి వెల్లడించారు.

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ధర్నా..

**విజయవాడ,అక్టోబర్,21,టుడే పల్లెసాక్షి** ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్స్ (విలేజ్ హెల్త్ క్లినిక్స్) లో వైద్య సేవలు అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమస్యల పరిష్కారం కొరకు నేడు విజయవాడలో రాష్ట్ర స్థాయి ధర్నా సోమవారం నిర్వహించారు. గత ఐదు





సంవత్సరాలు గా వేతనాలు పెంచలేదు. నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగస్తులు అందరితో పాటు జీతాలు పెంచక పోవడం, బకాయిలో ఉన్న 10 నెలలు ఇన్సెంటివ్స్, హెల్త్ క్లినిక్స్ అద్దెలు %డ% కరెంట్ బిల్లుల మొత్తం తక్షణ విడుదల చేయాలని %ఎష్ట్రశీ% అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్న ది. సీ. హెచ్. ఓ లను రెగ్యులరైజేషన్ చేయాలని, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు మరియు జీవన వ్యయాలకి అనుగుణంగా 40,000 ఫిక్స్ కన్సాలిడేటెడ్ పే గా ఇవ్వాలని, ప్రావిడెంట్ ఫండ్ పునరుద్ధరన , %ఎ=% పాలసీ అమలు మరియు ఇతర సమస్యలు పరిష్కరించాలి. సీ హెచ్ ఓ ల ధర్నాకు యం.యల్.సీ శ్రీ కే.యస్ లక్ష్మణ్ రావు,%ఎఱబ% రాష్ట్ర అధ్యక్షు లు %ఎశీఎ%.ఏ.వీ నాగేశ్వరరావు నేషనల్ హెల్త్ మిషన్ జే.ఏ.సీ చైర్మన్ శ్రీమతి %ణ%. దయా మణి,ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి %ణ%. రమాదేవి మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న %ఎష్ట్రశీ% లు హాజరయ్యారు. %జష్ట్రశీ% సంఘ నాయకులు మధుసూదన్, ప్రమోద్ ,

## సీతమ్మ వారి దూడ మృతి

**తాళ్లూరు ప్రతినిధి, అక్టోబర్ 21, పల్లె సాక్షి:** తాళ్లూరు మండలం, లక్కవరం గ్రామంలో సీతమ్మ అమ్మవారికి గ్రామస్తులు భక్తితో వదిలిన ఆవు దూడ విద్యుత్ షాక్ తో మృతి



చెందింది. అల్లారు ముద్దుగా చూసుకుంటూ భక్తితో ప్రేమించే ఆవు దూడ మృతి చెందడంతో గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. మృతి చెందిన ఆవు దూడను గ్రామస్తులు మేళతాళాలతో ఊరేగింపుగా సాగనంపారు.

## డిఆర్ డిఎ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



**గిద్దలూరు ప్రతినిధి, అక్టోబర్ 21, పల్లె సాక్షి** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలో నూతనంగా నియమితులైన డి ఆర్ డి ఏ మండల అధికారులతో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో వి ఓ ఎ ల సమస్యలను పరిష్కారం చేయాలని, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కో ఆర్డినేటర్ కె. లక్ష్మీరెడ్డి, మండల అధికారులు ఎన్.రామ యోగయ్య, ఆర్.ఆనంద కుమారి, ఎల్. మాధవి, కె.నరేష్, పి.రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్లు వేతనాలు చెల్లించాలి- సిఐటియు

**ఎమ్మిగనూరు : అక్టోబర్ 21 పల్లె సాక్షి** ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్ల వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు తాలూకా కార్యదర్శి బి రాముడు డిమాండ్




చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో గత నాలుగు నెలలుగా ప్రభుత్వం వేతనాలు చెల్లించకపోవడం నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్లు వేతనాలు ఇవ్వకపోవడం చోద్యమన్నారు. వారికి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ఎంఈఓ కి వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాఠశాల స్కావెంజర్లు వరలక్ష్మి షాహీన్ పద్మావతి యు యం కవిత సుజాత లక్ష్మి జయశ్రీ షబానా రాజమ్మ జాహీద్ లక్ష్మి ఫాతిమా నర్సింహులు సిఐటియు నాయకులు సి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 23న సర్వసభ్య సమావేశం

**ఎంపీడీవో సాయి మనోహర్**

**ధర్మవరం ప్రతినిధి, అక్టోబర్ 21, పల్లె సాక్షి:** ధర్మవరం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 23వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు సర్వసభ్య



సమావేశమును నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, కో ఆప్షన్ మెంబర్లు, మండల పరిధిలోని సర్పంచులు, మండల సాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు.

## చేనేత సమస్యలపై స్పందించిన జాతీయ చేనేత నాయకురాలు సంకారపు జయశ్రీ

**ధర్మవరం ప్రతినిధి, అక్టోబర్ 21, పల్లె సాక్షి:** ధర్మవరం పట్టణములో చేనేత కార్మికులు పడుతున్న కష్టాలను చూసి జాతీయ చేనేత నాయకురాలు సంకారపు జయశ్రీ స్పందించారు.



ఈ సందర్భంగా పట్టణంలోని కేశవానగర్ 8వ వార్డు వెళ్లి చేనేత కార్మికుల కుటుంబాలను వారు పరామర్శించి, వారు పడుతున్న కష్టాలను అడిగి తెలుసు కున్నారు. వీరితోపాటు ఎనిమిదో వార్డు ఇంచార్జ్ ధనుంజయ కూడా వెళ్లడం జరిగింది. తదుపరి ఇటీవల కొన్ని రోజులుగా వస్తున్న వర్షానికి మగ్గములోకి నీరు చేరడం వల్ల, చేనేత కార్మికులు ఎంత నష్టపోయారో అనే విషయాన్ని గ్రహించి వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సంకారపు జయశ్రీ మాట్లాడుతూ ప్రస్తుతం నేతన్నలు పడుతున్న ఇబ్బందులు చెప్పలేని పరిస్థితిలో ఉండడం జరుగుతోందని తెలిపారు. మురికి కాలువల గుండా మురికి నీరు మగ్గం గుంతలోనికి చేరి మగ్గం తడవడంతో, డ్యామేజీఐ నేతన్నలు పెద్ద మొత్తంలో ఆదాయాన్ని నష్టపోతున్నారని, నష్టాన్ని కూడా చవిచూసి ఎలా బ్రతకాలో అని వారి ఆవేదన నన్ను కలిసి వేసిందని తెలిపారు. మగ్గం లోకి నీరు చేరడం గోడలు కూడా నాని కూలిపోవడానికి అవకాశం ఉందని, గోడలకు కూడా కరెంటు తగిలే అవకాశం ఉందని, దీంతో చేనేత కుటుంబ సభ్యులు కూడా ఈ విద్యుత్ శాఖకు గురి అయ్యే అవకాశం ఉందని వారు తెలిపారు. ఈ విషయాన్ని గతంలో మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి ఫలితము లేదని వారు మండిపడ్డారు. ఇప్పటివరకు జరిగిన నష్టానికి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని, చేనేతలకు నష్టపరిహారాన్ని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. నేతన్నలు పెద్ద ఎత్తున తమ కష్టాలను నాతో చెప్పుకోవడం జరిగిందని తెలిపారు. తదుపరి ఇక్కడి విషయాన్ని ధర్మారం ఎమ్మార్వో కు, కమిషనర్ కు తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**




**గిద్దలూరు,అక్టోబర్ 21, పల్లె సాక్షి:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలుగుదేశం శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆరు మండలాల ముఖ్య నాయకులతో సమావేశమైన అశోక్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నవంబర్ 26వ, తేదీన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు టీడీపీ శ్రేణులకు సభ్యత్వం ఎంతగానో ఉపయోగపడుతుందని, నూతన సభ్యత్వ విధానంలో రూ.100 లు చెల్లించి, సభ్యత్వం చేసుకున్న వారికి ప్రమాద భీమా 5 లక్షల రూపాయలు, సహజ మరణానికి 10 వేలు భీమా వర్తిస్తుందన్నారు. నియోజకవర్గంలోని టీడీపీ కార్యకర్తలకు, అభిమానులకు, సానుభూతి పరులకు పార్టీ సభత్వ నమోదు పై అవగాహన కల్పించి గతంలో జరిగిన నమోదు కంటే అత్యధికంగా పార్టీ సభ్యత్వ నమోదు చేయించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జ్ లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు

**నాదెండ్లలో ప్రజా దర్బార్ నిర్వహించిన ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట,అక్టోబర్ 21, పల్లె సాక్షి:** చిలకలూరిపేట నియోజకవర్గం పరిధిలో రేషన్ డీలర్లు ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. కొన్నిచోట్ల రేషన్ బియ్యానికి బదులు డబ్బులు ఇస్తున్నారని, రేషన్ ఇవ్వడం లేదని తన దృష్టికి వచ్చిందని అలాంటి వారిని సస్పెండ్ చేయడం కూడా జరుగుతుందన్నారు. నాదెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజా దర్బార్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి అర్జీలు స్వీకరించారు. పలు గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ముందుగా నాదెండ్లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.50 లక్షల వ్యయంతో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణానికి భూమిపూజ చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన నియోజవర్గమంతా రేషన్ సరకులు సక్రమంగా అందించాలని అన్నారు. పప్పులు, నూనెలు సహా ఏవీ పక్కదారి పట్టకుండా సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత రేషన్ డీలర్లు, అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వంలో ప్రతివారం ప్రజాదర్బార్ నిర్వస్తున్నామని ఈ వారం గత ప్రభుత్వంలో చేసిన సర్వేలపై ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయన్నారు. రైతులు తమకు రీసర్వే చేయించమని కోరుతున్నారని, 10, 20, 30, 40 సెంట్ల చొప్పున తగ్గాయని వారంతా తన దృష్టికి తీసుకొచ్చారు అని తెలిపారు. ఆ



తప్పులు సరిచేయమని అధికారులను ఆదేశించామన్నారు. డ్వాక్రా గ్రూపుల్లో జరిగిన అవినీతిపైనా ఫిర్యాదులు అందాయన్నారు. అవన్నీ ఆడిట్ చేసి అవకతవకలు జరిగితే రికవరీ చేయమన్నట్లు చెప్పారు. రికవరీ చేయని వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. విద్యుత్, అభివృద్ధి, ఆర్థికపరమైన సమస్యలపై అర్జీలు వచ్చాయన్నారు. ఆర్థిక వెసులుబాటు చూసుకొని అన్నీ పరిష్కరిస్తామన్నారు. పింఛన్లు, రేషన్ కార్డులు జనవరిలో అందజేస్తామన్నారు. అలానే ఆదాయం నష్టపోతున్నా చంద్రబాబు ఉచితంగా ఇసుక అందిస్తున్నారన్నారు. ఇకపై ఎక్కడ ఇసుక ఉన్నా నేరుగా ఎడ్లబండ్లు, ట్రాక్టర్లలో తీసుకెళ్లవచ్చన్నారు. ఇసుక తరలింపుపై ఎలాంటి పరిమితులు లేవని, 30 టన్నులు తీసుకెళ్లినా 40 టన్నులు తీసుకెళ్లినా అడ్డుకోవద్దని చెప్పారని, వాహనం పరిమితి ఎంత ఉంటే అంత తీసుకెళ్లే విధంగా వెసులుబాటు కల్పించారన్నారు. అదేవిధంగా వైన్స్ దుకాణాలూ నిబంధనల మేరకు కొనసాగాలని, అన్నింటిని తీసుకొచ్చి ఎమ్మెల్యేకు చెడ్డపేరు చూడతామంటే ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఇదొక అలవాటు అయిపోయిందని, పార్టీలో, కూటమిలో ఎవరు తప్పు చేసినా స్థానిక ఎమ్మెల్యేకు చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందన్నారు. చెడ్డపేరు రాకుండా కూటమి ప్రభుత్వంలో ఉన్న ప్రతిఒక్కరూ సమన్వయంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని, కూటమి ప్రభుత్వం లక్ష్యాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. ఎవరైనా ఆస్పత్రులకు వెళ్లినా ఖర్చు పెట్టి ఉంటే వారందరికి సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చేలా చేస్తామన్నారు. ఖర్చు పెట్టిన మొత్తం ఇవ్వలేకపోయినా 50 శాతం వరకు ఇస్తున్నారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు.


APTEL 2022 / 16169

టుడే పల్లె సాక్షి

కర్నూలు నంద్యాల

# ప్రజా సమస్యల పరిష్కరానికే ప్రజా దర్బార్- మాధవరావు

**నందవరం అక్టోబర్ 22 టుడే పల్లెసాక్షి** నందవరం మండలంలోని సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవ రావు దేశాయ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 5ఏళ్ల వైసిపి ప్రభుత్వంలో ప్రజలు, రైతులు ఎన్నో సమస్యల ఎదుర్కొన్నారని, వాటిని పరిష్కరించడానికి ఎమ్మెల్యే బివిజే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని తాలూకా స్థాయిలో ఏర్పాటు చేసారన్నారు. అందులో భాగంగా 22న మంగళవారం గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బివిజే నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి సమస్యలు ఉన్న ప్రజలు, రైతులు తమ సమస్యలను అర్జీలా రూపంలో ఎమ్మెల్యేకి అందించాలని కోరారు. అర్జిదారుడు ఆధార్, సమస్యకు తగిన పత్రాలను తమ వద్ద ఉంచుకొని ఎమ్మెల్యేగా అందించాలని కోరారు. అలాగే నందవరంలో కోట వీధిలో దేవమ్మ అవ్వ దేవాలయాన్ని నూతనంగా నిర్మించడంతో ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సాయం అందించినందుకు ఆయన కమిటీ సభ్యులు సన్మానించారు






## వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రాలయం నియోజకవర్గం

# తెలుగుదేశం పార్టీ నాయకులు

**ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన**

**తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి గారు**

**కౌతాళం పల్లెసాక్షి న్యూస్ అక్టోబర్ 21** మండల కేంద్రమైన కౌతాళంలో ఎస్సీ కాలనీలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజబాబు గారి సోదరుని పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రాలయం నియోజకవర్గం యువనాయకులు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి మరియు తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి వల్లూరు అడివప్ప గౌడ్ ,తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప దని,టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఉరుకుంద కొట్రేష్ గౌడ్ , తెలుగు రైతు జిల్లా కార్యదర్శి అల్లూరి వెంకటపతి రాజు ,తెలుగు యువత మంత్రాలయం నియోజకవర్గం అధ్యక్షులు బాపురం సుధీర్ రెడ్డి గారు,బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఉరుకుంద కురుగోడప్ప గారు, ఆర్ఎంపీ డాక్టర్ సెల్ అధ్యక్షులు రాజానంద్ గారు,దమ్ములదీన్నే సర్పంచ్ రమేష్ గౌడ్ గారు, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి రహిమాన్ గారు,బీసీ సాధికారిక సభ్యులు సిద్దు గారు, కుంటనహాలు దొడ్డన గౌడ్ గారు,ఉరుకుంద రవి వీరిని పెళ్లి పెద్దలు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉరుకుంద సురేంద్ర,ఆటో నరసింహులు,ఏరిగేరి వీరేష్,నరసప్ప సారు,గబ్రేల్,శ్రీనివాసులు, గురు తదితరులు పాల్గొన్నారు..



# ఈనెల 22 నుండి 26 వరకు గ్రామసభలు

**దొర్నిపాడు అక్టోబర్ 21 టుడే పల్లె సాక్షి** మండలంలోని ఆయా గ్రామాలలో ఈనెల 22వ తేదీ నుండి 26 తేదీ వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తాసిల్దారు సుభద్ర తెలిపారు ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ 22 బుర్ర రెడ్డి పల్లె గుండపాపల 23కొండాపురం 24కిష్టిపాడు 25 గోవిం దీన్నే 26 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు ఈ గ్రామసభలలో రైతుల వారి సమస్యలను తెలిపేందుకుఅవకాశం ఉంటుందని ఆమెతెలిపారు ఈ కార్యక్రమానికి రెవెన్యూ సిబ్బంది డిటి వీఆర్వోలు సర్వేయర్లుపాల్గొంటున్నట్లు తెలిపారు.



## పోలీసు అమరవీరుల త్యాగాలు

# చిరస్మరణీయం

**వెల్దుర్తి అక్టోబర్ 21( పల్లె సాక్షి)** వెల్దుర్తి ఎస్ఐ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించినారు.ఆయన మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం లో పోలీసు . దేశ , రాష్ట్ర సరిహద్దు అంతర్గత భద్రత రక్షణలో పోలీసులు ప్రతిరోజూ సవాళ్లను ఎదుర్కొంటున్నా రన్నారు. దేశ భద్రత కోసం పగలు, రాత్రి అనే తేడా లేకుండా విధి నిర్వహణలో ప్రాణాలను ఫణంగా పెడుతూ, ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారన్నారు. పోలీసుల త్యాగాలు రాబోయే తరాలకు స్ఫూర్తినిచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులను స్మరించుకుంటూ, నివాళులర్పిస్తూ ఈరోజు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అశువులు బాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం జరుగుతుందన్నారన్నారు. భారత్-చైనా సరిహద్దుల్లోని ఆ రోజు నుండి అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. దేశ సరిహద్దుల్లోనే కాదు, అంతర్గతంగా ప్రతి రాష్ట్రంలో , జిల్లాలలో, గ్రామాలలో ప్రజల భద్రత దృష్ట్యా పోలీసులను ఏర్పాటు చేసుకున్నామన్నారు. అన్ని వ్యవస్థల కంటే పోలీసు వ్యవస్థలో పని చేయడం చాలా కష్టతరమని, 24 గంటలు పని చేయాల్సి ఉంటుందన్నారు. పోలీసుల త్యాగ నిరతిని ఈ రోజు మనం గుర్తు చేసుకోవాలసిన భాధ్యత మన ఉన్నటువంటి స్వాతంత్ర్యం తరువాత దేశభద్రత కోసం పోలీసులు ప్రాణాలు అర్పించారుఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి ఎస్ఐ మల్లికార్జున విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



# పేకాటరాయల అరెస్ట్...

**హనుమపురం జగనన్న కాలనీలో ఆడుతున్న పేకాట రాయలు**

**నలుగురు వ్యక్తులపై కేసు నమోదు**

**పేకాటరాయల వద్ద నుండి రూ 33,600 రూపాయలు స్వాధీనం : ఎస్ఐ.వెల్లడి**

**పెద్దకడబూరు,అక్టోబర్ 21,టుడే పల్లెసాక్షి** మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో జగనన్న కాలనీ వద్ద పేకాట ఆడుతున్న టువంటి నలుగురు వ్యక్తులను సోమవారం ఎస్ఐ పి. నిరంజన్ రెడ్డి పేకాట ఆడుతున్న వ్యక్తులపై దాడుల నిర్వహించి వారి వద్ద నుండి రూ,33600 రూపాయలు నగదును స్వాధీనం చేసుకొని నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడమైనదని ఎస్.ఐ.విలేకరులకు తెలిపారు. ఇందులో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...



# కొండలను అల్లుకున్న 'మేఘ'మాల


**హొళగుంద, అక్టోబర్ 21,పల్లె సాక్షి** ఆకాశంలోని తెల్లని మేఘాలు ఒక్కసారిగా నేలను తాకినట్లుగా, కొండలను మేఘాలు ముద్దాడుతున్నట్లుగా కనిపించిన ఈ అందమైన దృశ్యం మండల కేంద్రం సమీపం లో ఉన్న కొండల్లో దర్శనమిచ్చింది. బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో ఇటీవల కురుస్తున్న వర్షాలకు కొండలను ఇలా మేఘాలు తాకుతున్నట్లు అద్భుతమైన దృశ్యం ఆవిష్కృతమైంది. మండలంలోని హొళగుంద, పెద్దహ్యాట తదితర గ్రామాల పరిధిలోని కొండలను ఉదయం మేఘాలు కమ్ముకుని చూపురులను అమితంగా ఆకర్షిస్తున్నాయి.



## అంగన్వాడి కేంద్రాల కు ఎండియు వాహనాల ద్వారా

# సరుకులు సరఫరా చేయాలి


**తుగ్గలి అక్టోబర్ 21 ( టుడే పల్లె సాక్షి)** మండలంలో ఎండియు వాహనంల ద్వారా అంగన్వాడి కేంద్రాలకు సరుకులు సరఫరా చేయాలని కోరుతూ తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సోమవారం తహసిల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేసే నిత్యవసర సరుకులు ఒకేసారి ప్రభుత్వం సరఫరా చేయకపోవడం వల్ల వాటిని తెచ్చుకునేందుకు డీలర్ల వద్దకు లేదా స్టాక్ పాయింట్ దగ్గరకు వెళ్లాల్సి వస్తుందన్నారు. అందువల్ల సరుకులను ఆటోల లో బాడుగులు చెల్లించి అంగన్వాడి కేంద్రాలకు తీసుకుని రావలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఆటోలు కు బాడుగలు మేమే సొంతంగా చెల్లించాల్సి ఉందన్నారు. అందువల్ల ఆ సరుకులను నేరుగా అంగన్వాడి కేంద్రాలకు ఎం డి యు వాహనం ద్వారా సరఫరా చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అరంజ్యోతి ,కాంతమ్మ , రమీజాభి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయ సాగులో పండించిన

# కూరగాయలు శ్రేష్టమైనవి ఉత్పత్తులు

**తుగ్గలి అక్టోబర్ 21 (టుడే పల్లె సాక్షి)** ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసి పండించిన కూరగాయలు శ్రేష్టమైనవని తహసిల్దార్ నాగరాజు ఎస్సై కృష్ణమూర్తి లు పేర్కొన్నారు. సోమవారము తుగ్గలి లోనే తహసిల్దార్ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయం కింద సాగు చేసి పండించిన వివిధ రకాల కూరగాయలను అమ్మకాలు చేపట్టారు. మండలంలోని రైతులు ప్రకృతి వ్యవసాయం కింద సాగు చేసి పండించిన కూరగాయలను తహసీల్దార్ కార్యాలయం వద్ద పెట్టారు. ఈ కూరగాయలను తహసిల్దార్ నాగరాజు, ఎస్సై కృష్ణమూర్తి, పలువురు అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ ప్రకృతి కింద సాగు చేసి పండించిన కూరగాయలు ఎంతో శ్రేష్టకరమైనవని అన్నారు .అనంతరం పలువురు అధికారులు అక్కడే కొనుగోలు చేసి తమ ఇళ్లకు తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ అధికారులు లింగప్ప, రవి, భాస్కరు, రాముడు, రైతులు పాల్గొన్నారు



## తల్లిదండ్రులు లేని పిల్లల కు

# ఆర్థిక సాయం అందించిన దాతలు

**తుగ్గలి అక్టోబర్ 21( టుడే పల్లె సాక్షి)** మండలం పరిధిలోనే మారెళ్ళ గ్రామంలో తల్లిదండ్రులు లేని పిల్లలకు సోమవారం పలువురు ఆర్థిక సాయం అందించారు. మారెళ్ళ గ్రామానికి చెందిన బోయ ఆంజనేయులు కు పత్తికొండ మండలం చందోలి గ్రామానికి చెందిన బోయ లక్ష్మి తో వివాహం జరిగింది. వీరుకు ముగ్గురు కుమార్తెలు జన్మించారు .పెద్ద కుమార్తె బోయ జయ శ్రీ (12) రెండవ కుమార్తె అంకిత ( 8) చిన్న కుమార్తె బోయ ఉషా శ్రీ (5) సంతానం కలదు. అయితే తల్లిదండ్రులు బోయ ఆంజనేయులు, బోయలక్ష్మి లు 2021 ఫిబ్రవరి 21వ తేదీ , 2024 అక్టోబర్ 20వ తేదీ చనిపోయారు . తల్లిదండ్రులు చనిపోవడంతో ముగ్గురు కుమార్తెల అనాధలు కావడం జరిగింది. అనాధలు గా అయినటువంటి పిల్లలకు కొందరు దాతలు అండగా నిలుస్తున్నారు. పత్తికొండ మండలం చందోలి గ్రామం వెంకటేశ్వర రెడ్డి రూ 5 వేలు గోవర్ధన్ రెడ్డి రూ 5 వేలు డి రంగస్వామి రూ 2,500, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ సైన్యం రూ 6000, శ్రీకృష్ణ యూత్ రూ 6000, హైదరాబాద్ రాజప్ప టీం రూ 10,000 అనాధ అయినటువంటి పిల్లలకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ వాల్మీకి అంజి, హొసూర్ రామచంద్ర , మీసేవ రాముడు, దేవరఇంటి వెంకటరాముడు,గొల్ల రామయ్య, నక్క చెన్నకేశవులు, మంగలి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. ఈ అనాధ పిల్లలకు సహాయం అందించే వాళ్ళు 9949081540 ఈ నెంబర్ ద్వారా సమాచారం తీసుకుని గ్రామానికి వచ్చి చిన్నారులకు ఆర్థికంగా అన్ని విధాలుగా సహాయం చేయాలని కోరుతున్నారు.



## మహిళల పక్షపాత ప్రభుత్వం

# ఎన్డీయే కూటమి ప్రభుత్వం

**: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

**మహాశక్తి పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలెండర్**

**ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన గొట్టిపాటి లక్ష్మి**

**దర్శి ప్రతినిధి, అక్టోబర్ 21, పల్లె సాక్షి** ఆంధ్రప్రదేశ్ లో మహిళల పక్షపాతి ప్రభుత్వం ఉంది అని అంటే అది కేవలం ఎన్డీయే కూటమి ప్రభుత్వం అని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. సోమవారం ఒక ప్రకటన లో గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి మహిళలకు పెద్దపీట వేస్తూ వస్తున్నదని, అన్న నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, చట్ట సభలో చోటు కల్పించారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల సాధికారత కోసం డ్వాక్రా గ్రూప్ లు ఏర్పాటు చేసి, వారు ఆర్థికంగా నిలదొక్కుకొనేందుకు బాటలు వేశారని, దీపం పథకం కింద లక్షలాది మంది మహిళలకు గ్యాస్ సిలెండర్ కనెక్షలు ఇచ్చారన్నారు. తిరిగి 2024 ఎన్నికల హామీలో భాగంగా సూపర్ సిక్స్ హామీలలో భాగమైన మహాశక్తి పథకం కింద సంవత్సరానికి 3గ్యాస్ సిలెండర్ లను ఉచితంగా ఇవ్వబోతున్నామన్నారు. గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి అప్పుల ఊబిలో నెట్టివేసిన కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తన పరిపాలన దక్షతో ప్రజల మీద భారాలు వేయకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్నారన్నారు. ఈ మహాశక్తి పథకం వలన ప్రభుత్వానికి సంవత్సరానికి మూడు వేల కోట్ల రూపాయల ఆర్థిక భారం పడుతుందని, అయినా కూడా దానిని లెక్క చేయకుండా ఇచ్చిన హామీకి కట్టుబడి దీపావళి నుండి ఈ పథకాన్ని అమలు చేయబోతున్నామన్నారు. ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులని ప్రామాణికంగా తీసుకుంటే సుమారు 1.40 లక్షల మంది లబ్ధిదారులకు మేలు చేకురుతున్నదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి మహిళా ఎమ్మెల్యేగా తాను ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు.



# చంద్రన్న మదర్సా నవీన విద్యా పథకం ముస్లిం మైనార్టీలకు వరం

**సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన ముస్లిం మైనార్టీలు**

**అక్టోబర్ 21, పల్లె సాక్షి** ముస్లిం మైనార్టీల విద్యార్థులకు మేలు చేకూరేలా చంద్రన్న మదర్సా నవీన విద్యా పథకం అమలు చేయడం పై ముస్లిం మైనార్టీలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెదేపా ముస్లిం మైనార్టీ నాయకుడు అబ్దుల్ సుభాన్, సిబిఎన్ ఆర్మీ మోయిన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చంద్రన్న మదర్సా నవీన విద్యా పథకం ద్వారా రాష్ట్రంలోని గుర్తింపు పొందిన 185 మదర్సాలలో విద్యా వాలంటీర్లు నియామకం చేపట్టి ముస్లిం మైనార్టీల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో ఉర్దూ భాష ఉపాధ్యాయులను, విద్యా వాలంటీర్లను నియమించడం ద్వారా ఉర్దూ భాషలో విద్యనుభ్యసిస్తున్న విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. మదర్సా లలో ఒక్కో మదర్సా కి ముగ్గురు వాలంటీర్ల చొప్పున నియమించనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం ముస్లిం సమాజం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ముస్లిం మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి ఫరూక్ కు, ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ కు ముస్లిం మైనారిటీలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ రెహమాన్, సుభాన్, ఖైసర్, ఆమీన్, మౌలానా షాకీర్, తన్వీర్,అబుజర్, ఇస్మాయిల్, సలీం, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.



APTEL 2022 / 16169
పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

## సమాచార హక్కు చట్టంపై
# అవగాహన సదస్సు

**హొళగుంద,అక్టోబర్ 21, పల్లె సాక్షి** రైతు సేవా కేంద్ర సిబ్బంది సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రజలు అడిగిన సమాచారం రాతపూర్వకంగా






అందించే బాధ్యత అధికారులపై ఉంటుందని హొళగుంద మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ అన్నారు. సోమవారం నాడు రైతు సేవా కేంద్ర సిబ్బందికి సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 (1) (బి) ప్రకారము ప్రభుత్వ శాఖ పరిధిలోని ప్రతి సమాచారాన్ని రాతపూర్వకంగా ప్రజలు ఎవరైనా అడిగే హక్కు ఉందని, ప్రజలు సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన అయా సమాచారాన్ని 30 రోజుల వ్యవధిలో అందించవలసి ఉంటుంది అని తెలిపారు.నిర్ణీత సమయంలో సమాచారం అందించకపోతే ప్రజలు ఉన్నతాధికారికి అప్పీల్ చేసుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల రైతు సేవ కేంద్రాల సిబ్బంది, ఎ ఈ ఓ విరుపాక్షి, ఎంపీఈఓ నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## బద్వేలులో హత్యకు గురైన విద్యార్థిని కుటుంబాన్ని పరామర్శించిన
# కడప ఎంపి అవినాష్ రెడ్డి

**బద్వేలు అక్టోబరు21 పల్లె సాక్షి ప్రతినిధి** బద్వేలు నియోజకవర్గంలో ప్రేమోన్మాది చేతిలో దారుణంగా హత్యకు గురైన దస్తగిరమ్మ కుటుంబ సభ్యులను సోమవారం కడప





పార్లమెంటు సభ్యులు వై ఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా లు ఇంటికి వెళ్లి పరామర్శించారఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంఘటనతో ఆడ పిల్లలున్న ప్రతి తల్లిదండ్రులు బాధపడుతున్నారని మాటల్లో చెప్పలేని అమానుషమైన ఘటనని 2021లో ఇలాంటి సంఘటన గుంటూరులో జరిగినప్పుడు కొద్ది రోజుల్లోనే కన్విక్ట్ చేశామన్నారు.ఈ నాలుగు మాసాల్లో 74 ఇలాంటి సంఘటనలు జరిగితే ఈ ప్రభుత్వం ఏమి చేస్తోందని ఏపిలో అసలు శాంతి భద్రతలు ఉన్నాయాని, హోమ్ మంత్రి అన్నీ చోట్ల సెక్యూరిటీ ఇవ్వలేం కదా అంటూ వెటకారంగా మాట్లాడుతున్నారనీ, ఈ విద్యార్థిని 10వ తరగతిలో స్కూల్ ఫస్ట్ అలాంటి పాప చనిపోవడం బాధాకరం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర నుంచి మేల్కొవాలి.దిశా చట్టం, యాప్ అమలు చేసి ఉంటే పది నిమిషాల్లో స్పాట్ కి పోలీసులు వెళ్ళేవారని ఈ ప్రభుత్వం దాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆరోపించారు.మహిళల రక్షణ విషయంలో ఈ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం వహించింది, సమాజం భయపడేలా కఠిన శిక్ష ఉండాలని ఆ తల్లి కోరుతోందన్నారు ఆ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని నేతల భరోసా కల్పించారు. ఎమ్మెల్యే డాక్టర్ సుధా మాట్లాడుతూ మన రాష్ట్రంలో మహిళలపై ఇంత దారుణాలు జరుగుంటే మహిళా హోమ్ మంత్రి ఏమి చేస్తున్నారు దీంట్లో రాజకీయాలుకు తావు లేదని,గట్టి చర్యలు తీసుకోవాలని,నా బిడ్డ చనిపోయినట్లు మరొకరు చనిపోరని నమ్మకం ఏమిటి అని ఆ తల్లి ప్రశ్నిస్తోందని,ఆమెకు ఈ ప్రభుత్వం ఏమి సమాధానం చెప్తుందని ఈ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని తెలిపారు.

## బద్వేలు నియోజకవర్గ టిడిపి సమన్వయ కర్త
# రితీష్ రెడ్డి దాతృత్వం.

**విద్యార్థినీ కుటుంబానికి లక్ష రూపియలు అందజేసిన రితీష్ రెడ్డి**



**బద్వేలు అక్టోబరు, 21 పల్లె సాక్షి** కడప జిల్లా బద్వేలు పట్టణంలోని ఆంజనేయనగర్ లో ప్రేమోన్మాది చేతిలో మృతి చెందిన విద్యార్థిని కుటుంబాన్ని సోమవారం బద్వేలు నియోజకవర్గ సమన్వయ కర్త రితీష్ రెడ్డి పరామర్శించి కటుంబ సబ్యులను ఒదార్చారు.. అనంతరం బాధితకుటుంబానికి రూ,లక్ష రూపాయలు చెక్కును అందజేసారు. విద్యార్థిని తమ్ముడికి హైదరాబాదులోని ఎన్టీఆర్ మోడల్ స్కూలులో చదువుకునేందుకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు.యువ నాయకులు రితీష్ రెడ్డితో పాటు టిడిపి పట్టణ అధ్యక్షులు వెంగల్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## ప్రజా ఫిర్యాదులపై వెంటనే విచారణ చేపట్టి బాధితులకు
# సత్వర న్యాయం అందేలా చేయాలి

**జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఐ.పీ.ఎస్.**

**ప్రకాశం జిల్లా బ్యూరో, షేక్ కరిముల్లా, అక్టోబర్ 21, పల్లె సాక్షి:**
మీ పేరుతో పంపిన కొరియర్ లో డ్రగ్స్, తుపాకీలు ఉన్నాయని సైబర్ మోసగాళ్లు ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీస్ నుండి కాల్ చేస్తున్నామని చెప్తే భయపడి డబ్బులిచ్చి మోసపోవద్దని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. బాధితులు నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించుట కొరకు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ నిర్వహించారు. జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన 69 ఫిర్యాదిదారుల అర్జీలను ఎస్పీ స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఇటీవలి కాలంలో ఆన్లైన్ మోసాలు బాగా పెరిగిపోయాయని, ఫ్రాడ్ కాల్ స్కామ్ తో సైబర్ మోసగాళ్ళు అమాయక ప్రజలను టార్గెట్ చేస్తూ నేరగాళ్లు ముందుగా ఆన్లైన్ ద్వారా మీ ఫోన్ నెంబరు, ఆధార్, బ్యాంక్ అకౌంట్ డీటెయిల్స్ వివిధ మార్గాలలో తెలుసుకొని, మీ పేరు, అడ్రెస్స్ , ఆధార్ నెంబర్ తో వచ్చిన కొరియర్ లో తుపాకీ, డ్రగ్స్ ఉన్నాయని లేదా మీ పిల్లలు/భర్త/కుటుంబ సభ్యులు తప్పు చేసి మా ఆధీనంలో ఉన్నారని లేదా మీ పాత అకౌంట్ లోన్స్ లో మోసం జరిగిందని, బ్లూ ఫిల్మ్ చూస్తున్నారని, మీ పేరుపై ఉన్న సిమ్ కార్డుతో మరొక వ్యక్తి నేరాలు చేశారని, సిబిఐ, ఈడి, కస్టమ్, ఏసీబీ అధికారుల్లా వాయిస్/వీడియో కాల్ చేసి ముందుగానే సేకరించిన మీ





వివరాలన్నీ చెప్పి భయపెడతారని, అచ్చం పోలీస్, ఇతర గవర్నమెంట్ అధికారుల మాదిరి పోలీస్ డిపార్టుమెంటు లోగోస్ కనపడేలా, సెట్టింగ్ వేసిన పోలీస్ స్టేషను మరియు కోర్ట్ ల నుండి పోలీస్ యూనిఫామ్, కోర్టు జడ్జి డ్రెస్ లో కనిపిస్తూ మీతో మాట్లాడి, ఇంటరాగేషన్ చేస్తున్నట్లుగా నటిస్తూ, ప్రశ్నల మీద ప్రశ్నలు అడిగి భయపెడుతూ మీకు సంబంధించిన బ్యాంక్ అకౌంట్లను కూడా ఫ్రీజ్ చేస్తామని, అందుకోసం ఆర్బీఐ నుంచి అప్రూవల్ తీసుకొచ్చామని ఫేక్ లెటర్ చూపిస్తూ మీ అకౌంట్ లో ఉన్న డబ్బుని పోలీస్ డిపార్టుమెంటు ఖాతాల్లోకి ట్రాన్స్ఫర్ చేయాలంటూ అకౌంట్ వివరాలు చెప్తారని, నేరం చేయలేదని రుజువు అయ్యాక ఆ డబ్బును తిరిగి మీకు ట్రాన్స్ఫర్ చేస్తామని నమ్మించి సైబర్ మోసగాళ్లు మీ అకౌంట్ల నుండి లక్షల్లో కాజేస్తారన్నారు అని అన్నారు.కావున ప్రజలు అలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పోలీసులు కానీ సీబీఐ, కస్టమ్స్, విజిలెన్స్, ఇన్వెస్టిగేషన్ బ్యూరో అని మొదలగు సెంట్రల్ ఏజెన్సీస్ వారి పేరిట కాల్ చేసి భయపెట్టి, డబ్బులు ట్రాన్స్ఫర్ చేయమన్నా లేక బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్ , బ్యాంకు కార్డ్స్ డీటెయిల్స్ , ఓటిపి మరియు ఇతర పర్సనల్ వివరాలు అడిగితే ఇవ్వొద్దని జిల్లా ఎస్పీ సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీస్ వారు ఎవరూ లోకల్ పోలీసులను సంప్రదించకుండా మిమ్మల్ని అరెస్ట్ చేయరని, అలా మీకు తెలియని వాళ్ళ నుండి అనుమానాస్పదంగా వీడియో కాల్స్ వస్తే కాల్ లిఫ్ట్ చేయకపోవడమే ఉత్తమమని, ఏదైనా అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి లేదా హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో దిశా ఇన్స్పెక్టర్ సుధాకర్, డీటీసీ ఇన్స్పెక్టర్ సమీముల్లా, ఎస్సీ/ఎస్ టి సెల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తానా మరియు సిబ్బంది పాల్గొన్నారు....

# ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

## పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించిన మంత్రి, కలెక్టర్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు

**ప్రజల ప్రాణ, మాన, ధన రక్షణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టే పోలీసులకు నమస్సుమాంజలులు తెలిపిన రాష్ట్ర మంత్రి డోలా వీరాంజనేయులు**

**దేశ భద్రత, ప్రజా రక్షణకై పోలీసుల సేవలు, త్యాగాలు చిరస్మరణీయం ఎస్పీ ఏఆర్ దామోదర్**

**ప్రకాశం జిల్లా బ్యూరో, షేక్. కరిముల్లా, అక్టోబర్ 21, పల్లె సాక్షి:**
అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం







సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద రాష్ట్ర సాంఘిక సంక్షేమ, సచివాలయం, గ్రామ వాలంటీర్ శాఖా మంత్రి డాక్టర్ డోలా వీరాంజనేయులు, జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి ఏ భారతి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, 3వ అదనపు జడ్జి డి.రాములు, 7వ అదనపు జడ్జి రాజా వెంకటాద్రి, 8 వ అదనపు జడ్జి డి.అమన్ రాజా, డి ఎల్ ఎస్ జడ్జి శ్యామ్ బాబు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, రాష్ట్ర 20 సూత్రాలు ప్రోగ్రాం చైర్మన్ లంకా దినకర్, పోలీసు అధికారులు ఘనంగా నివాళులు అర్పించి పుష్పాంజలి ఘటించారు. పెరేడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ ఘనంగా నిర్వహించారు. దేశం కోసం, ప్రజల కోసం ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్న పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి చెప్పారు. దేశ రక్షణ కోసం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పనిచేసేలా పోలీసులను వెన్నుతట్టి ప్రోత్సహించి ఈ విధుల నిర్వహణ కోసం పంపిన కుటుంబ సభ్యులకు ప్రత్యేకముగా ఆయన నమస్కరించారు. వ్యక్తిగత జీవితం కంటే దేశ రక్షణకు, ప్రజల రక్షణకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ పోలీసులు చేసిన ప్రాణ త్యాగం వెలకట్టలేనిదని మంత్రి అన్నారు. అమరులైన పోలీసుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఎల్లవేళలా అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భముగా అందరికీ నమస్సుమాంజలులు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమై, విధినిర్వహణలో అశువులు బాసిన, అమర పోలీసు సోదరులకు భాష్పాంజలి ఘటిస్తూ యావద్భారత దేశం ఈ రోజు పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటున్నదని, 1959 వ సంవత్సరము అక్టోబరు 21వ తేదిన జమ్మూ కాశ్మీర్ లోని హిమాలయ పర్వత శ్రేణుల్లో సముద్రమట్టానికి ఐదు కిలోమీటర్ల ఎత్తున గల దేశ సరిహద్దు అయిన లడక్ లోని హాట్ స్ప్రింగ్ ప్రాంతములో భారత దేశం పై చైనా దురాక్రమణకు పాల్పడినదని, రక్తాన్ని గడ్డకట్టించే చలిలో దేశరక్షణ కోసం కాపల డ్యూటీలో వుండి అకస్మాత్తుగా దొంగదెబ్బ తీసిన చైనా ముష్కర సైనికులతో వీరోచిత పోరాటము చేసి 10 మంది జవాన్లు అశువులు బాసారని, వారి త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరము అక్టోబరు 21 న పోలీసు అమర వీరుల సంస్మరణ దినం జరుపుకుంటున్నామని, ఇటీవలే భారత ప్రభుత్వము అక్టోబరు 21వ తేదీని నేషనల్ పోలీస్ డే గా ప్రకటించిందని తెలిపారు. మన దేశ రక్షణ కొరకై సరిహద్దుల్లో అహర్నిశలు విధినిర్వహణ చేస్తున్న మిలటరీ జవానులు వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టి శత్రువులతో వీరోచితంగా పోరాడుతూ వున్నారని, అదే విధంగా మన సమాజ రక్షణ కొరకు శాంతి భద్రత పరిరక్షణలో మన పోలీసు సోదరులు విధినిర్వహణ చేస్తూ ఉగ్రవాదం, తీవ్రవాదం, మతతత్వం, ఫ్యాక్షనిజం వంటి విచ్ఛిన్నకర శక్తులతో నేరాలకు ఘోరాలకు పాల్పడే అసాంఘిక శక్తులతో పోరాడుతూ సమసమాజ నిర్మాణానికి కంకణబద్ధులై అమరులౌతున్నారన్నారు వారి యొక్క త్యాగనిరతి నిత్య స్ఫూర్తిదాయకమని విధినిర్వహణలో భాగంగా పోలీసు శాఖలో పనిచేసే మనందరికి ఉత్తేజాన్ని ఇవ్వాలని, వారు భౌతికంగా మృతి చెందినా, మన హృదయల్లో చిరస్మరణీయులుగా వున్నారని తెలియజేస్తూ ఈ రోజు నేషనల్ పోలీస్ డే గా జరుపుకుంటూ వారి బలి దానానికి సెల్యూట్ చేద్దామన్నారు. సరిహద్దులను కాపాడే సైన్యంతో పోల్చుకుంటే సమాజంలో అంతర్గత శాంతిభద్రతలను కాపాడే పోలీసుల విధినిర్వహణ క్లిష్టంగా ప్రాణాంతకంగా తయారై పోలీసు ఉద్యోగం కత్తిమీద సాములాగా తయారయిందనే విషయం మనందరికీ తెలిసిందేనని, అందుకే విధినిర్వహణలో భాగంగా మనము అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చినా వాటిని ఓర్చుకొని సమాజంలో ప్రతిఒక్కరు మనల్ని మెచ్చుకునేలా వ్యవహరిస్తూ ఆడుగు ముందుకు వేయవలసి వుంటుందని, మనదేశంలో ఈ సంవత్సరము శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమై విధినిర్వహణలో 216 మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారన్నారు. ఆ మృతవీరులకు జోహార్లు తెలియజేస్తూ నివాళులు అర్పిచి, నేటి మననిశ్చింత జీవనం వారి అవిశ్రాంత త్యాగఫలం కారణమని అందుకే ఆ అమరులను స్మరించుకుందామన్నారు. అమరులైన సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అమరుల క్రమశిక్షణ, ఆశయాలను మనమందరం ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు. గతంలో ప్రకాశం జిల్లాకు చెందిన పోలీసు అమరవీరులు కీర్తిశేషులు అద్దంకి సాల్మన్ కేరీ వెస్లీ ఐ.పీ.ఎస్, కీర్తిశేషులు లేళ్ళ శంకర్ జూనియర్ కమాండర్, గ్రేహౌండ్స్, కీర్తిశేషులు మోటా ఆంజనేయులు జూనియర్ కమాండర్, గ్రేహౌండ్స్, కీర్తిశేషులు కె.వి ప్రశాంతరావు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కీర్తిశేషులు చప్పిడి వెంకట రత్నం ఆర్మడ్ రిజర్వు కానిస్టేబుల్, కీర్తిశేషులు ఎస్ కె మహమ్మద్ రఫీ కానిస్టేబుల్, కీర్తిశేషులు ఈ. పవన్ కుమార్ కానిస్టేబుల్ లను త్యాగాలను ఎస్పీ కొనియాడారు.

**మరణించిన పోలీస్ కుటుంబాలకు ప్రభుత్వం, పోలీసు శాఖల ఆర్థిక చేయూత...**

ప్రకాశం జిల్లాకు చెందిన పోలీసు అమరవీరులు కుటుంబ సభ్యులతో మంత్రి మాట్లాడి వారికి బహుమతులు అందజేశారు. అలాగే జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వర్తిస్తూ దురదృష్టవశాత్తూ మరణించిన యన్.నెమిలి రెడ్డి యొక్క సతీమణి రాధ, జి.శివ ప్రసాద్ యొక్క సతీమణి స్వర్ణ కుమారి, షేక్ అబ్దుల్ రహీమ్ యొక్క సతీమణి షాహినా, యస్.రవి యొక్క సతీమణి మల్లేశ్వరి యొక్క కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల కార్పస్ ఫండ్ చెక్కులను మంత్రి చేతుల మీదగా అందచేసినారు. ఈ సంవత్సరం దేశ వ్యాప్తముగా ప్రాణాలను కోల్పోయిన 216 మంది పోలీస్ బలగాల సిబ్బంది యొక్క పేర్లులను అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వర రావు ఈ కార్యక్రమములో చదివి విన్పించి శ్రద్ధాంజలి ఘటించినారు. అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు పోలీస్ అమరవీరుల ర్యాలీలో మంత్రి, జిల్లా జడ్జి, జిల్లా కలెక్టర్, ఎస్పీ ప్రజాప్రతినిధులు జెండా ఊపి ప్రారంభించారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి ఆర్.టి.సి బస్టాండ్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో పోలీసులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలు అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేసినారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఉప రవాణా శాఖ కమిషనర్ అర్.సుశీల, ఒంగోలు ఆర్డీఓ కె.లక్ష్మి ప్రసన్న, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, డాక్టర్లు, సీఐలు, ఆర్ ఐ లు ఎస్సైలు,అమర వీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

## పెద్దకడబూరు లో అక్రమ కట్టడాలను
# తొలగించండి

**'అంబేడ్కర్ విగ్రహం నుంచి జడ్పీ పాఠశాల వరకు డ్రైనేజీ నిర్మించండి'**

**డ్రైనేజీలపై అక్రమ కట్టడాలను తీసివేయండి**

**మీకోసం కార్యక్రమంలో వినతి పత్రం**

**వినతి పత్రం అందజేసిన బొగ్గుల నరసన్న,మేకల రాజు**

**పెద్దకడబూరు,అక్టోబర్ 21 టుడే పల్లెసాక్షి** మండల కేంద్రమైన పెద్దకడబూరులోని ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు డ్రైనేజీ



నిర్మాణం చేపట్టాలని సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో మీ కోసం ప్రోగ్రాంలో తహశీల్దార్ శ్రీనాథ్ కు కాలనీ వాసులు బొగ్గుల నరసన్న,మేకల రాజు వినతిపత్రం అందజేశారు. అలాగే పెద్ద లక్ష్మమ్మ అవ్వ గుడి నుంచి పోలీసు స్టేషన్ వరకు ఆర్అండ్ బీ రహదారిపై నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించాలని కోరారు.మరి ముఖ్యంగా ఉదయం 8 :00 గంటల నుంచి పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు,ప్రభుత్వ అధికారులకు,గ్రామ రైతులకు ప్రధాన రహదారిలో వెళ్లాలంటే ట్రాఫిక్ వలయంలో ఇరుక్కు పడాల్సిందే నని గ్రామ రైతులు,ఇటు స్కూల్ విద్యార్థులు,ఆవేదన వ్యక్తం చెందారు. గ్రామంలోనే ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని మండల తాసిల్దార్ ను గ్రామ కాలనీవాసులు కోరారు.

## సీఎం చంద్రబాబు తోనే
# గ్రామీణాభివృద్ధి సాధ్యం

**పల్లె పండుగ వారోత్సవాలతో గ్రామాల్లో అసలైన అభివృద్ధి పండగ**

**ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్ర గౌడ్**

**హొళగుంద, అక్టోబర్ 21, పల్లె సాక్షి** సీఎం చంద్రబాబు నాయుడు తోనే గ్రామీణాభివృద్ధి సాధ్యమని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ



వారోత్సవాలతో గ్రామాల్లో అసలైన అభివృద్ధి పండుగ జరుగుతోందని ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ మండల కేంద్రంలో పలు కాలనీలో సిసి రోడ్డు డ్రైనేజీ ల నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు.మండల కేంద్రంలోని బీసీ కాలనీ, ఈబీసీ కాలనీ, సల్ఫియా నగర్, దిడ్డికాలని, రాజా నగర్ కాలనీ, రాళ్ల చేను కాలనీలో 50 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని హన్నూర్ క్యాంప్ గ్రామానికి 4 కోట్ల,70 లక్షల నిధులతో బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మీరభద్ర గౌడ్ ను తెదేపా ముఖ్య నాయకుడు మిక్కిలినేని ప్రసాద్ గజమాలతో సన్మానించారు. అనంతరం ఆలూరు ఇన్చార్జి వీరభద్ర గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని, రాష్ట్రంలోని ప్రతి మారుమూల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. అదేవిధంగా వేదావతి, నగరడోన రిజర్వాయర్లను వీలైనంత త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని అన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే నియోజకవర్గం లో దాదాపు 80 వేల ఎకరాల సాగునీరు అందించవచ్చన్నారు. వేదావతి నగరడోన రిజర్వాయర్ల నిర్మాణం గురించి సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లామని, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న అన్ని ఇబ్బందులను అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు మిక్కిలినేని ప్రసాద్, పి ఆర్ డి ఈ మనోహర్,పి ఆర్ ఎఈ యమనప్ప, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్,సుగుణ కన్స్ట్రక్షన్స్ ఎండి యోగేశ్వర్ రెడ్డి, తెదేపా మండల నాయకులు రాజా పంపన్న గౌడ్, కాడప్ప,పంపాపతి, ఎర్రిస్వామి, అబ్దుల్ సుభాన్, అబ్దుల్ రహిమాన్, దిడ్డి వెంకటేష్,రాష్ట్ర మైనారిటీ కార్య నిర్వాహక కార్యదర్శి ఆదామ్,దుర్గప్ప,సిబిఎన్ ఆర్మీ మోయిన్,జాకీర్, తిక్కస్వామి, టీఎన్ఎస్ఎఫ్ మల్లి, బుడగ జంగం రామాంజిని,జనసేన మండల కన్వీనర్ అశోక్, కో కన్వీనర్ వరాల వీరేష్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థిని మృతికి కారణమైన
# నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి**

**బద్వేలు అక్టోబరు21 పల్లె సాక్షి ప్రతినిధి** గోపవరం మండలం సెంచరీ పరిశ్రమకు సమీపంలోని అటవీ ప్రాంతంలో జరిగిన సంఘటన అత్యంత బాధాకరమైన విషయమని ఈ సంఘటనలో




విద్యార్థిని మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆదివారం విద్యార్థిని కుటుంబాన్ని విజయజ్యోతి పరామర్శించి ఓదార్చారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ అఘాయిత్యానికి గురైన ఇంటర్ విద్యార్థిని కడప రిమ్స్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన సంఘటన విషాదకరమని, సమాజంలో మానవ మృగాలను కూకటివేళ్లతో పెకిలించాల్సిన అవసరం ఉందని.చట్టాలను కఠినతరం చేసి మరియు విచారణ ,తీర్పులు త్వరితగతిన వెలువడే విధంగా న్యాయస్థానాలు పనిచేయవలసిన ఆవశ్యకత ఉండాలన్నారు.ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా ఇటువంటి వారిని ఉరితీయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు, పోలీసు యంత్రాంగాన్నికి సూచించారు..

## కల్లుకుంట జడ్పీహెచ్ పాఠశాల విద్యార్థులు
# జిల్లా స్థాయికి ఎంపిక

**ఎస్ జి ఎఫ్ ఖో.. ఖో..సెలక్షన్లో ఇద్దరు విద్యార్థులు ఎంపిక...అండర్ 14 - 16వ విభాగం నందు కల్లుకుంట జడ్పీహెచ్ పాఠశాల విద్యార్థులు**

**పెద్దకడబూరు అక్టోబర్ 21 (టుడే పల్లెసాక్షి):** పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థి బి.హరికృష్ణ,పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థి ఎండి.ఉదయ్ అండర్ -14 ఖో.. ఖో విభాగంలో మండల స్థాయి నుంచి తాలూకా స్థాయిలో గెలుపొందడం జరిగిందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉసెనప్ప సోమవారం విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ అండర్ -14 స్కూల్ గేమ్స్ లో 16 వ విభాగమునందు మా పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో పోటీ పడడానికి ఎంపికైనారని విద్యార్థుల పట్ల హర్షం వ్యక్తం చేశారు.నేడు మా విద్యార్థులు అండర్ -14 డీఎస్సీ ఎ.అవుట్ డోర్ స్టేడియంలో లో జరుగుతున్న ఖో.. ఖో.. పోటీలలో మా విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవాలని మా ఉపాధ్యాయులు ద్వారా మా పిల్లను ప్రోత్సహిస్తున్నారు అని తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో గెలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక అవ్వాలని మా విద్యార్థులను మా పాఠశాల ఉపాధ్యాయుల సిబ్బంది,మా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



ప్రధానోపాధ్యాయులు ఉసెనప్ప,పిడి.పిఈటి. దుబ్బన్న, పాఠశాల ఉపాధ్యాయుల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు,గ్రామ పెద్దలు తెలియజేశారు.

# చేతి పంపుల కేవీ మరమ్మత్తులు..?

**బెల్లంకొండ అక్టోబర్ 21,పల్లె సాక్షి,** ప్రభుత్వం రూ.లక్షలు ఖర్చుపెట్టి ప్రజల నీటి అవసరాలను తీర్చేందుకు వాడవాడల చేతిపంపులను ఏర్పాటు చేసింది. ఏం లాభం



అధికారుల నిర్లక్ష్యంతో గ్రామాల్లో నీటి కోసం కష్టాలు తప్పట్లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చేతిపంపులను ఏర్పాటు చేశారే గాని వాటికి మరమ్మత్తులు వస్తే మాత్రం పట్టించుకునే వారే లేరు.దీంతో అవి ఎక్కడ చూసినా నిరుపయోగంగానే దర్శనమేస్తున్నాయి.మండలంలోని 13 పంచాయతీలలో.262 చేతిపంపులు ఉన్నాయని వీటిలో పనికి రానివి 2 వాటిలో 8 వరకు మరమ్మతులకు గురయ్యాయని 252 పంపులు వినియోగంలో ఉన్నాయని అధికారుల లెక్కలు మండల కేంద్రంలో 31చేతిపంపులు ఉండగా 21 వినియోగంలో ఉన్నాయని రెండు పంపులు అసలు పనికిరాకుండా పోయాయని అధికారులు పేర్కొన్నారు.వాస్తవానికి మండల వ్యాప్తంగా సగం వరకు వినియోగంలో లేవని వివిధ గ్రామాల ప్రజానికం తెలిపారు. ఇకనైనా వీలైనంత త్వరగా మరమ్మత్తులు చేయిస్తేనే అవి పనిచేస్తాయని లేదంటే మాత్రం శాశ్వతంగా పనికిరాకుండా పోయే అవకాశం ఉందని ప్రజలు పేర్కొన్నారు.మండల స్థాయి అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వినియోగంలోకి తీసుకోస్తే మంచి ఫలితాలు వస్తాయి.

## ప్రేమోన్మాది చేతిలో దారుణంగా హత్యకు గురైన విద్యార్థినీ కుటుంబాన్ని
# పరామర్శించిన కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి

**బద్వేలు అక్టోబరు21 పల్లె సాక్షి** బద్వేలు పట్టణంలోని ఆంజనేయనగర్ లో ప్రేమోన్మాది చేతిలో దారుణంగా హత్యకు గురైన దస్తగిరమ్మ కుటుంబ సభ్యులను కడప ఎమ్మెల్యే ఆర్



మాధవి, తెదేపా జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాస రెడ్డి మరియు బద్వేలు నియోజకవర్గ తెదేపా సమన్వయ కర్త రితీష్ కుమార్ రెడ్డి లు సోమవారం మృతురాలి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి మాట్లాడుతూ దస్తగిరమ్మపై కిరాతకంగా దాడి చేసి చంపిన నిందితుడు విగ్నేష్ కి కఠిన శిక్ష అమలు పరిచేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలీసు శాఖ వారిని ఆదేశించారని, అలాగే వారి కుటుంబానికి కడప ఎమ్మెల్యే ఒక లక్ష రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.

## రోటరీ క్లబ్ వారిచే 235 మందికి
# ఉచిత కంటి వైద్య సేవలు..

**ఎమ్మిగనూర్ అక్టోబర్ 21 పల్లె సాక్షి** రోటరీ క్లబ్ ఆఫ్ ఎమ్మిగనూరు వారి ఆధ్వర్యంలో ఆర్.కె కంటి వైద్యశాల సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ఎమ్మిగనూరు పట్టణం




నందలి షరాఫ్ బజార్లో గల వీరశైవ కళ్యాణ మండపం నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు డాక్టర్ హేమంత్ కుమార్ చే ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన 62 మందికి కంటి ఆపరేషన్ల యన్ టి ఆర్ వైద్య సేవలో ఆపరేషన్ ప్రతిపాదించడం జరిగింది. రోటరీ క్లబ్ ఆఫ్ ఎమ్మిగనూరు అధ్యక్షులు కేఆర్ నటరాజ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉచిత నేత్రదాన శిబిరం నందు రోటరీ క్లబ్ జిల్లా పూర్వ గవర్నర్ చిన్నప్ప రెడ్డి మాట్లాడుతూ 220 దేశాలలో అనేక సేవా కార్యక్రమాల్లో రోటరీ క్లబ్ ముందంజగా ఉందని భారతదేశంలో పోలియోను పారద్రోలిన ఏకైక స్వచ్ఛంద సేవా సంస్థ రోటరీ క్లబ్ వారు అనేక సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు బాలికలకు ఉచిత సైకిల్లు, నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మిగనూరు పట్టణంలో రోటరీ క్లబ్ వారు నిరంతరం నిర్వహిస్తున్నటువంటి సమాజ సేవా కార్యక్రమాలు నిరుపేద ప్రజలకు, అనారోగ్యాన పడిన వారికి, అందిస్తున్న సేవలను కొని ఆడారు. గర్భిణీ స్త్రీలకు, మానసిక వికలాంగులకు, క్రీడలకు ఎమ్మిగనూరు రోటరీ క్లబ్ చేస్తున్న చేయూత అభినందనీయమని ముఖ్య అతిధులు శాంతి నర్సింగ్ హోమ్ ప్రధాన వైద్యులు మాలకొండయ్య విశ్రాంత ఆర్టిఐ కె ఆర్ నరసింహ రెడ్డి , వజ్రగిరి రాచోటప్ప రోటరీ క్లబ్ ఆఫ్ ఎమ్మిగనూరు వారికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. ఆదోని వ్యాపారవేత్త అందించిన ఆర్థిక సహకారంతో ఈ ఉచిత నేత్రదాన శిబిన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు ఎమ్మిగనూర్ పట్టణంలో చేపట్టడం జరుగుతుందని విద్యా వైద్యము ప్రధాన అంశాలు రోటరీ క్లబ్ పనిచేస్తుందని ఈ సేవలను ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు ఉపయోగించుకోవాలని రోటరీ క్లబ్ ఉపాధ్యక్షులు యం సి శివకుమార్, ప్రధాన కార్యదర్శి ఏ సుధాకర్ రావు, కోశాధికారి బైలుప్పల షఫీయుల్లా, సహాయ కార్యదర్శి కురువ బీరప్ప, ఏపీ షాప్ మాజీ చైర్మన్ మాచాని వెంకటేష్, ప్రముఖ న్యాయవాది గురురాజరావు, కెఆర్ శ్రీనాథ్ రెడ్డి, నరహరి శ్రీనివాసరెడ్డి, మహానందయ్య శెట్టి, మున్సిపల్ కార్పొరేటర్ కేశవరెడ్డి, ఎం శివ ప్రసాద్, ధర్మకర్త శివ శంకర్, లలిత్ జైన్ వేణు రఘు మోహన్ రెడ్డి, రోటరీ క్లబ్స్ సభ్యులు పాల్గొని ప్రజలకు కంటి వైద్య సేవలను దగ్గరుండి మరీ సహాయ సహకారాలు అందించి 235 మంది ఆడ మగవారికి నేత్ర పరీక్షలు పూర్తి చేశారు. ఎమ్మిగనూరు రోటరీ క్లబ్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు అందజేస్తామని ఆదోని రోటరీ క్లబ్ సభ్యులు ప్రశాంత్, సంతోష్ కుమార్ సహాయం అందిస్తామన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో ఇంత పెద్ద ఎత్తున నేత్ర చికిత్స శిబిరం నిర్వహించిన రోటరీ క్లబ్ ఎమ్మిగనూరు వారికి పట్టణ ప్రజలు వ్యాపారస్తులు రైతులు అభినందనలు తెలియజేశారు.

# అమర వీరుల ఆశయ సాధనకు అందరూ కృషి చేద్దాం

**డీఎస్పీ శ్రీనివాసులు**

**ధర్మవరం ప్రతినిధి, అక్టోబర్ 21, పల్లె సాక్షి:** అమరవీరుల ఆశయ సాధనకు అందరూ కృషి చేద్దామని డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ ఎదుట ఉన్న అమరవీరుల స్థూపానికి డిఎస్పి శ్రీనివాసులు, వన్టౌన్ సిఐ.నాగేంద్రప్రసాద్, టూ టౌన్ సిఐ రెడ్డప్ప, ట్రాఫిక్ ఎస్ఐ. వెంకటరాముడు, ఎస్సై గోపికృష్ణ, ఏఎస్ఐ కేతన్న, వన్ టౌన్, టూ టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ కలిసి అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి సెల్యూట్ చేసి ఘనంగా నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ, తమ విధి



బాధ్యతను తెలిపారు. డిఎస్పి తో పాటు సిఐలు మాట్లాడుతూ పరిరక్షణ, తీవ్రవాదులు, ఉగ్రవాదులు, మత చాందస వాదులు, అసాంఘిక శక్తుల నుంచి సామాన్య మానవులకు రక్షణ కల్పించేందుకు పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెడుతున్నామని తెలిపారు. ప్రతి పోలీసు దేశానికి వెన్నెముక లాంటి వారిని తెలిపారు. ఈ అమరవీరుల వారోత్సవాలు ఏడు రోజులు పాటు జరుగుతాయని తెలిపారు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com